VISALAANDHRA Phone No. 75301 ★★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

705177

సంపుటి 27 సంచిక 55 | విజయవాడ 27—6—1977 సోమవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఎంబ్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9–20	9–80
మూడు నెలలు	27–60	29–40
ఆరు నెలలు	55–20	58–80
సంవత్సరం	110–40	117–60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

ఒరిస్సా మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

భువనేశ్వర్ జూన్ 26

ఒరిస్సాలో శ్రీ నీలమణి రౌత్రాయ్ నాయకత్వాన జనతాపార్టీ మంత్రివర్గం నేడు రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారం చేసింది.

ఖమ్మం జిల్లాలో పలుచోట్ల భూ ఆక్రమణ పోరాటం ప్రారంభం

అఖిలభారత వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ ఎల్లమందా రెడ్డి, కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ రజబ్‌అలీతో సహా 240 మంది అరెస్టు

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం జూన్ 26

పేదలకు భూములు దక్కించేందుకు ఖమ్మం జిల్లాలోని పలు కేంద్రాలలో కమ్యూనిస్టుపార్టీ, ప్రజా సంఘాల నాయకత్వాన భూ ఆక్రమణలు ప్రారంభమయ్యాయి.

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ యల్లమందా రెడ్డి, శాసన సభ్యులు శ్రీ మొహమ్మద్ రజబలీతోసహా పలువురు నాయకులను, సాగుదార్లను, స్త్రీలను పోలీసులు అరెస్టు చేశారు

వివిధ కేంద్రాలలో 40 మంది స్త్రీలతోసహా 240మందిని అరెస్టు చేశారు. సిరిపురంలో ఎద్దులతో ఎనిమిది అరకలను కూడా జప్తు చేశారు.

బూర్గంపహాడ్ తాలూకా మల్లెల మడుగు గ్రామ అఖిలభారత వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ గుజ్జలి యల్లమందా రెడ్డి నాయకత్వాన 1500 మంది వ్యవసాయ కార్మికులు వెళ్ళి 800 ఎకరాల పారెస్టుభూమిని 1500 మంది వ్యవసాయ కార్మికులు ఆక్రమించారు.

శ్రీ యల్లమందా రెడ్డి

తున్నారు.

ఈ సందర్భంగా శ్రీ యల్లమందా రెడ్డితో పాటు 45 మంది హరిజన, గిరిజన సాగుదార్లను అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో 15 మంది స్త్రీలు కూడా వున్నారు.

ఈ పారెస్టు భూమికి పట్టాలివ్వాలని గత ఐదు, ఆరు సంవత్సరాలుగా పేద ప్రజలు పోరాటాలు జరుపుకున్నారు. గత సంవత్సరం అత్యవసర పరిస్థితి కాలంలో కూడా ఈ భూములను పట్టాలు యివ్వాలని అందోళన జరిపి పేద రైతులు మూడు నెలలపాటు జైలు శిక్ష అనుభవించారు. నేటి అందోళనకు నాయకత్వం వహించినవారిలో శ్రీయుతులు కె. భూపతి, వేముకుంటయ్య తుమ్మల పుల్లారావు వున్నారు.

కొత్తగూడెం నుండి సబ్‌కలెక్టరు, తహసీల్దారు, రిజర్వు పారెస్టు అధికారి, పెద్దయెత్తున పోలీసులు వచ్చి ఈ అరెస్టులు సాగించారు. వీరిని పాల్వంచ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్ళారు.

ఉప్పుసాకలో

ఉప్పుసాకలో తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎం మధు శ్రీ కె. గోపయ్య శ్రీ కె వీరమలు నాయకత్వాన వందలాది సాగుదారు 300 ఎకరాల పారెస్టు భూమిని ఆక్రమించారు.

పోలీసులు ఈ సందర్భంగా 60 మందిని అరెస్టుచేసి పాల్వంచ తీసుకెళ్ళారు అరెస్టు అయిన వారిలో 20 మంది స్త్రీలు కూడా వున్నారు.

గరీబ్ పేటలో

కొత్తగూడెం తాలూకా గరీబ్ పేటలో 1000 ఎకరాల పారెస్టు భూమిని జిల్లా వ్యవసాయ కార్మికసంఘ ఉపాధ్యక్షులు శ్రీ నూర్జానారాయణ నాయకత్వాన 300 మంది వెళ్ళి ఆక్రమించారు.

ఈ సందర్భంగా 45 మందిని అరెస్టు చేసి కొత్తగూడెం తీసుకెళ్ళారు.

చింతకుర్తిలో

ఖమ్మం తాలూకా చింతకుర్తిలో 3 వేల ఎకరాల పారెస్టు బంజరుపై శాశ్వత పట్టా లివ్వమని కానల సభ్యులు శ్రీ రజబలి నాయకత్వాన 200 మంది అందాడి రైతులు నేడు అంకోళన జరిపారు. శ్రీ రజబలితో పాటు 32 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

అంతకుముందు 7, 8 అందాడి తండాల నుండి వెయ్యిమంది ప్రజలు భూములపై పట్టాలు యిస్తేందాలని కోరారు.

లక్ష్మీపురంలో

భద్రాచలం తాలూకా లక్ష్మీపురంలో భూములను పేదలకు స్వాధీనం చేయాలని కోరుతూ జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ వి భూపతిరావు నాయకత్వంలో మొదటిదశం తారీజూ అరకలకటకటకొనిభూమి మీదకు వెళ్ళారు. పోలీసులు 22 మందిని అరెస్టుచేసి భద్రాచలం తీసుకు వెళ్ళారు. అరెస్టయిన వారిలో శ్రీయుతులు వి. భూపతి రావు, ఎల్ల వర్వరాలు, కె. రాములు, పి. వెంకయ్య, పై. వీరాస్వాములు, శ్రీమతులు మంగమ్మ, జి. మంగమ్మ, డి. వెంకమ్మ, సామ్రాజ్యం తదితరులు ఉన్నారు

అనేక సంవత్సరాల నుండి పాగుచేసుకుంటున్నప్పటికీ రిజర్వు పారెస్టు పేరుతో భద్రాచలం డి. ఎఫ్ ఓ ఇతర పోలీసు అధికారులతో కలసి ప్రతి సంవత్సరం పంటను కూడా రానించారు.

కేసులు పెడుతున్నారు.

మధిర తాలూకా సిరిపురంలో

మధిర తాలూకా సిరిపురం గ్రామంలో వున్న గ్రామ సమ్మోహ భూమి అయిన 16 ఎకరాల మాగాణి భూమిని కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల ఐక్యకత్వాన 500 మంది పేదలు నేడు ఆక్రమించారు.

జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ రేగళ్ళ చెన్నారెడ్డి, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నల్ల మోతు పిచ్చయ్య వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ కనకపూడి అక్కులు, యువజన నాయకులు శ్రీ జంగా ఏపేకోటేశ్వరావు నాయకత్వాన ప్రజలు ఎర్రజండాలు, డ్యాంతు వాయిద్యాలతో, అరకలతో పూరేగింపుగా వెళ్ళి గత సంవత్సరం హరిజనులు స్వేచ్ఛం చేసిన భూమిని దున్నుతుండగా సర్కిల్ ఇన్స్పెక్టర్, తాహశీల్దార్ తమ సిబ్బందితో వచ్చి భూమిని దున్నుతున్న 40 మందిలో 12 మందిని అరెస్టు చేశారు,

అరెస్టయిన వారిలో పైన పేర్కొన్న నాయకులు కూడా వున్నారు, ఎద్దులతో సహా 8 అరకలను జప్తు చేశారు,

గ్రామ ప్రజలు ఈ పోరాటానికి పూర్తి

శ్రీ రజబ్ అలీ

కోర్కెటును ప్రకటించారు, వారం రోజులపాటు పోరాటాన్ని కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు,

ఈ రోజు ఆక్రమించిన 16 ఎకరాల మాగాణి భూమి ఆ గ్రామంలో నివసించే సర్వోదయ నాయకుడైన ప్రభాకర రెడ్డి ధనిక రైతు అక్రమంగా ఆక్రమించి అనుభవిస్తున్నాడు.

గత సంవత్సరం ఈ భూమిని జిల్లా కలెక్టర్ హరిజనులతో సహకారసంఘాన్ని ఏర్పరచి ఆ సంఘానికి అప్పగించారు. హరిజనులు స్వేచ్ఛం చేసి పంట వండించి నిద్రించేసిన తరువాత భూస్వాములు పంటను వారికి దక్కకుండా చేశారు. ఈ గ్రామంలో ఇటువంటి భూమి మరో 250 ఎకరాలవుంది.

గతంలో ఈ భూమిని అక్రమంగా ఆక్రమించిన ప్రభాకరెడ్డి, ఆయన అనుచరులు కూడా నేటి ఆక్రమణ కార్యక్రమాన్ని తిలకించారు.

గ్రామంలోకి 50 మంది రిజర్వు పోలీసులను కూడా రానించారు.

నక్సలైట్లు విడుదలకు డిమాండ్

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ప్రకటన

విజయవాడ జూన్ 25

నక్సలైట్లపై అన్ని వారంట్లనూ ఉపసంహరించి, వారిపై జరపాలని అన్ని రకాల కుట్రకేసులూ ఎత్తివేసి, రకరకాల కేసుల్లో శిక్షలుపడిన నక్సలైట్లందరినీ విడుదల చేయాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం డిమాండ్ చేసింది.

శ్రీ పై. వి. కృష్ణారావు అధ్యక్షతన విజయవాడలో 22, 23 తేదీల్లో జరిగిన కార్యవర్గ సమావేశం క్రింది తీర్మానాన్ని ఆమోదించింది

"నక్సలైట్ ఖైదీలందరికీ క్షమాదాన మివ్వాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం డిమాండ్ చేస్తోంది. 30 మంది నక్సలైట్ ఖైదీలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ అత్యధికులు జైళ్ళలో మగ్గుతున్నారు. కొందరిపై యింకా వారంట్లున్నాయి. కనక వాడ రహస్యదళం సమస్య రాష్ట్ర ప్రభుత్వం అధికార ఎదిరింపదేనని ఇది స్పష్టంగా చూపుతోంది: అని తేలిన కారణంబట్టి కక్షింపాలి.

కేంద్రంలో అధికారానికి ఎన్నికయిన జనతాపార్టీ నక్సలైట్లను విడుదలచేసే ఉద్దేశముందంటూ పెద్ద హామీ లిచ్చింది. కానీ ఈ హామీ తరువాత నిర్దిష్టమైన చర్యలేమీ తీసుకోలేదు. జార్జ్ ఫెర్నాండెజ్‌పై బరోడా డైనమైట్ కుట్రకేసు తొలగించారు కాని నక్సలైట్లపై ఉన్న వందలాది కుట్రకేసులు ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలివ్వడంలో నిదానమయ్యారు.

అన్ని రాజకీయ పార్టీలకూ గ్రూపులకూ పొరహక్కులు విధాలరించే పాత దమన కాండ పదానాన్నే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోంది. నక్సలైట్ ఖైదీలను సార్వత్రిక క్షమాదానం ప్రకటించడంలో నిర్బంధ నిర్బంధ్యపటికీ అత్యధికులు జైళ్ళలో మగ్గుతున్నారు. కొందరిపై యింకా వారంట్లున్నాయి. కనక వాడ రహస్యదళం సమస్య రాష్ట్ర ప్రభుత్వం అధికార ఎదిరింపదేనని ఇది స్పష్టంగా చూపుతోంది: అని తేలిన కారణంబట్టి కక్షింపాలి.

నక్సలైట్ ఖైదీలందరికీ తక్షణమే క్షమాదానం ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యవర్గం డిమాండ్ చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం కింది చర్యలు తీసుకోవాలని కార్యవర్గం డిమాండ్ చేసింది

1. నక్సలైట్ నాయకులపై అన్ని వారంట్లూ ఉపసంహరించాలి.
2. అన్ని కుట్రకేసులూ ఉపసంహరించాలి.
3. నక్సలైట్లపై జరియించిన యితర కేసులన్నీ ఉపసంహరించాలి.
4. అనేక కేసుల్లో శిక్షలు పడిన నక్సలైట్ అందరినీ విడుదల చేయాలి.

"పర్చణల" పేరిట జరిగిన హత్యలు, నక్సలైట్లపై చిత్రహింసలకు సంబంధించి విస్తృతమైన విచారణ జరిగేందుకు అనువైన వాతావరణం సృష్టించాలి. ధర్మవ కమిషన్ పనిని త్వరితం చేయాలి.

ఈ అత్యాచారాలు, హత్యలకు కారకులు ఎవరైనా సరే వారిని శిక్షించాలి.

స్వాతంత్ర్య యోధులకు రాజకీయ పెన్షన్

ప్రధాని వ్యతిరేకత

న్యూఢిల్లీ జూన్ 26

స్వాతంత్ర్య యోధులకు రాజకీయ పెన్షన్లు ఇచ్చే విషయానికి తాను అనుకూలం కానని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పారు.

ఒకరి మెప్పును పొందేందుకు దేశ స్వాతంత్ర్యం కోరకు ఎవరూ పోరాడలేదు జీవితత్వంతో జీవించడంకంటే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని మరణించడం మంచిదని భావించినందుననే ప్రతివాడు ఆ పోరాటంలో పాల్గొన్నారు, అని ఆయన తెలిపారు.

1921లో జరిగిన మలబార్ తిరుగుబాటులో మరణించిన వారి కుటుంబాలవారు మెమోరాండం గురించి ప్రధాన మంత్రి దృష్టికి తెస్తూ శ్రీ వాయలార్ రవి వ్రాసిన లేఖకు ఇచ్చిన సమాధానంలో శ్రీ దేశాయ్ పై విధంగా పేర్కొన్నారు.

ఈ తిరుగుబాటు చరిత్రను ప్రస్తావిస్తూ శ్రీ దేశాయ్, కిలాపర్ ఉద్యమం నవాబుతో రాజకీయ ఉద్యమంగా ప్రారంభమై, తరువాత భూస్వాములు, కౌలుదార్ల మధ్య ఆర్థిక ఉద్యమంగా మారి చివరకు మత కల్లోలంగా మారిపోవడం జరిగింది. ఈ కల్లోలంలో పలువురు హిందువులు, ముస్లిములు మరణించారు. ఈ తిరుగుబాటులో మరణించిన వారి కుటుంబాల వారికి పెన్షన్ మంజూరు చేసే ఉద్యమంగా నేను దీనిని భావించడం లేదు అని ప్రధాని తెలిపారు.

ఆఫ్రికా విముక్తి పోరాటాలకు అండదండలు

శ్రీ వాజ్‌పాయ్ ప్రసంగం

న్యూఢిల్లీ జూన్ 25

దక్షిణాఫ్రికాలో జాతి వివక్ష శ్వేత జాతి మైనారిటీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆఫ్రికా ప్రజలు జరుపుతున్న పోరాటానికి భారత ప్రభుత్వ మద్దతును విదేశాంగ మంత్రి శ్రీ వాజ్‌పాయ్ నేడు పునరుద్ఘాటించారు

గత సాయంత్రం యిక్కడ జరిగిన దక్షిణాఫ్రికా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగిన సభకు సందేశం పంపిన సందేశంలో ఆయన పై విధంగా పేర్కొన్నారు.

దక్షిణాఫ్రికా విముక్తి పోరాటాలకు రాజకీయ నైతిక మద్దతును భారత ప్రభుత్వం కొనసాగిస్తుంది. దక్షిణాఫ్రికాలోని వర్ణవివక్ష ప్రభుత్వాలకు వ్యతిరేకంగా దౌత్యపరమైన, ఆర్థిక ఆంక్షలను విధించింది భారతదేశమే అని ఆయన అన్నారు.

ఈ సభకు పాల్గొంటలేనిన శ్రీవాజ్‌పాయ్ కార్యక్రమంకుండి సకాలంలో తిరిగి రాలేక పోయినందున సందేశం పంపాను. జాతిపిత మహాత్మాగాంధీ రెండు దశాబ్దాలపాటు ఆఫ్రికాలో గడిపి అక్కడ సత్యాగ్రహ ఉద్యమాన్ని మొదటిసారిగా ప్రారంభించిన విషయాన్ని శ్రీ వాజ్‌పాయ్ తన సందేశంలో ప్రస్తావించారు.

ప్రాంతీయ భాషల అభివృద్ధి ద్వారానే హిందీ భాషాభివృద్ధి

హైదరాబాద్‌లో హిందీ సమ్మేళనం 39 వ మహాసభలను ప్రారంభిస్తూ తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ జెట్టి ఉద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్ జూన్ 26

ప్రాంతీయ భాషల అభివృద్ధి ద్వారానే హిందీ భాషాభివృద్ధికి ప్రోత్సాహం అవుతుంది, ప్రాంతీయ భాషల అభివృద్ధికి హిందీ సాహిత్య సమ్మేళనమహాసభలోహద దదేలా తర్జనలు పాగాలని తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ వి. డి. జెట్టి ఉద్ఘాటించారు.

హిందీ సాహిత్య సమ్మేళనం 39 వ వార్షిక మహాసభలకు శ్రీ జెట్టి నేడుదయం ప్రసంగించారు.

అఖిల భారత కాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యాన జరిగిన యీ సభకు జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్, పార్లమెంటు సభ్యులు శ్రీ సమర్ ముఖర్జీ, కమ్యూనిస్టు నాయకులు శ్రీయూపేష్ గుప్తా [యం. పి.] ఎ ఐ సి. సి, ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్, పోషలిస్టు, ఆఫ్రికా దేశాలకు చెందిన దౌత్యాధికారులు హాజరయ్యారు

శ్రీ చంద్రశేఖర్ తన ప్రసంగంలో జాతి వివక్షతకు వ్యతిరేకంగా, మైనారిటీ జాతీయుల ప్రభుత్వ ఏర్పాటుకు ఆఫ్రికా ప్రజలు జరుపుతున్న పోరాటాన్ని భారత ప్రజలు పూర్తిగా బలపరుస్తున్నారన్నారు

దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నెమిబియా ప్రజలకు త్వరలో విముక్తి కలుగగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

శ్రీయుతులు యూపేష్‌గుప్తా, చంద్రజిత్ యాదవ్, సమర్ ముఖర్జీలు తమ ప్రసంగాలలో మైనారిటీ ప్రభుత్వాలు, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడటం మినహా ఆఫ్రికా ప్రజలకు మరో ప్రత్యామ్నాయం లేదని పేర్కొన్నారు.

టాంజానియా హైకమీషనరు ఎ. డి. హసన్, ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ ప్రధాన ప్రతినిధి మూసాముల్లా కూడా ప్రసంగించారు

ప్రస్తావించారు.

అఖిల భారత కాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యాన జరిగిన యీ సభకు జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్, పార్లమెంటు సభ్యులు శ్రీ సమర్ ముఖర్జీ, కమ్యూనిస్టు నాయకులు శ్రీయూపేష్ గుప్తా [యం. పి.] ఎ ఐ సి. సి, ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్, పోషలిస్టు, ఆఫ్రికా దేశాలకు చెందిన దౌత్యాధికారులు హాజరయ్యారు

శ్రీ చంద్రశేఖర్ తన ప్రసంగంలో జాతి వివక్షతకు వ్యతిరేకంగా, మైనారిటీ జాతీయుల ప్రభుత్వ ఏర్పాటుకు ఆఫ్రికా ప్రజలు జరుపుతున్న పోరాటాన్ని భారత ప్రజలు పూర్తిగా బలపరుస్తున్నారన్నారు

దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నెమిబియా ప్రజలకు త్వరలో విముక్తి కలుగగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

శ్రీయుతులు యూపేష్‌గుప్తా, చంద్రజిత్ యాదవ్, సమర్ ముఖర్జీలు తమ ప్రసంగాలలో మైనారిటీ ప్రభుత్వాలు, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడటం మినహా ఆఫ్రికా ప్రజలకు మరో ప్రత్యామ్నాయం లేదని పేర్కొన్నారు.

టాంజానియా హైకమీషనరు ఎ. డి. హసన్, ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ ప్రధాన ప్రతినిధి మూసాముల్లా కూడా ప్రసంగించారు

నూతన ప్రభుత్వాలకు రెండు అంశాల పథకం

హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 26

రాష్ట్రాలలో నూతనంగా ఎన్నికైన ప్రభుత్వాలు తాను సూచించే రెండు అంశాల కార్యక్రమానికి ప్రాధాన్యత యివ్వాలని కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేడు సమాచారం యిచ్చిన యింటర్వ్యూలో తెలిపారు.

విరిద్ధమైన, సమర్థవంతమైన పాలన, వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధి యివే ప్రాధాన్యత యివ్వాల్సిన రెండు అంశాలని మిగతా సమస్యలన్నిటికి తరువాత స్థానం యివ్వాలని ఆయన అన్నారు.

రాష్ట్ర శాసనసభలలో జనతా లెజిస్లేచర్ పార్టీల నాయకులను ఎన్నుకునేందుకు తన నాయకత్వాన సమీకృతమైన మాజీ సి.ఎల్.డి. సభ్యులు జనసంఘానికి కుమ్మక్కు అయ్యారని వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. కొత్తగా ప్రభుత్వాలు ఏర్పడ్డ రాష్ట్రాలలో నాయకుని జనతాపార్టీలోని భాగస్వాములందరూ ఎన్నుకున్నారని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో శ్రీ రామ్‌నరేష్‌యాదవ్‌ను శ్రీ మధులిమాయే బలపరిచారని శ్రీ రామ్‌ధన్ (నాయకత్వానికి పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థి) చేసిన ఫిర్యాదును ఈ సందర్భంగా ఆయన సమాచార దర్శకుడికి తెచ్చారు. ఉత్తరప్రదేశ్‌లో శ్రీ యాదవ్‌ను మాజీ సి. ఎల్. డి. జనసంఘ్ సభ్యులు అత్యధిక సంఖ్యలోనూ, సిండికేట్, ఎస్. ఎస్. పి. సభ్యులు కొద్దిగా తక్కువ సంఖ్యలో బలపరిచారని శ్రీ చరణ్ సింగ్ తెలిపారు.

బీహార్ విషయం ప్రస్తావిస్తూ జనసభ పార్టీలో శ్రీ కర్పూరీ ఠాకూర్‌కన్నామించిన దేశభక్తులు లేరని శ్రీ సింగ్ అన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రతి పార్టీలోనూ గ్రూపులు వుండి తీరుతాయనీ, అయితే తాను జనతాపార్టీ పరిరక్షణకు ఎంతటి త్యాగానైనా చేస్తానని ఆయన అన్నారు,

నూతనంగా ఎన్నికైన ముఖ్యమంత్రులు బలంగా శ్రీ మొరార్జీ రాష్ట్రపతిగా చేసిన ప్రకటన పదవికి కాపాడుతూ పడుతున్నట్లు వచ్చిన వార్తలను ప్రస్తావించగా తనకు అటువంటి అభిప్రాయ లేదన్నారు.

మాజీ ప్రధానితో రాయబారాలు జరుపుతున్నట్లు వెలువడిన వార్తలను ప్రస్తావించగా అవి వాస్తవాలు అర్థరహితమైనవనీ, తాను అవి కారంలో లేనపుడు రాయబారాలు జరిపితే అర్థపుందేదని శ్రీ సింగ్ అన్నారు.

దక్షిణాది రాష్ట్రాలపై జనతాపార్టీ హిందీని రుద్దుతుందనే ఆరోపణలలో కూడా అర్థం లేదని శ్రీ సింగ్ అన్నారు.

మారుతీ సంస్థలపై జులై 8 న విచారణ

న్యూఢిల్లీ, జూన్ 25

మారుతీ సంస్థలకు సంబంధించి వివిధ విషయాలపై విచారణ జరపనున్న దర్యాప్తు కమిషన్ జులై 8న ఇక్కడి విజ్ఞానభవన్‌లో ప్రజలముందు సమావేశ మౌతుంది. ఈ కమిషన్‌కు నవనీ విక్రమణ చేసిన ఆలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ డి. యస్ మాథుర్ నాయకత్వం వహిస్తున్నారు.

విచారణ విషయంలో సంబంధమున్న వ్యక్తులను, ఇందులో అసక్తిగల యితరులను పాల్గొనవలసిందిగా కోరుతూ కమిషన్ నేడు నోటీసు జారీ చేసింది,

ఎలక్ట్రిక్ తీగ తగిలి ముగ్గురు మజ్దూర్‌కు ప్రమాదం : ఒకరి మృతి

విజయవాడ, జూన్ 26

తంతి తపాలాశాఖలోని టెలిఫోన్స్ విభాగంలో పనిచేస్తున్న ముగ్గురుమజ్దూర్స్‌గుంటూరు నల్లి దగ్గర తుమ్మలపాలెంవద్ద టెలిఫోను స్తంభాలు నిలుపుతుండగా ఎలక్ట్రిక్ తీగలు తగిలి తీవ్ర ప్రమాదానికి గురయ్యారు.

శ్రీ పూసల గంగాధరరావు (22 సం.) అనుపల్లిలో చనిపోయినట్లు నిర్ధారించారు. రెండవ అతను శ్రీ మున్నంగి దశరథరామి రెడ్డి [21 సం] ఆసుపత్రిలో వున్నారు. శ్రీ రామస్వామి తేరుకున్నాడు. ఈ దుర్ఘటన 25 వ తేదీ మధ్యాహ్నం జరిగింది,

శ్రీ సంజయ్, మేనకా గాంధీల విమాన లైసెన్సులు సస్పెన్షన్

—డైరెక్టర్ జనరల్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 25

శ్రీ సంజయ్‌గాంధీ, ఆయనభార్య శ్రీమతి మేనకా గాంధీ రహస్యంగా విమానంద్వారా భారతదేశం విడిచి వెళ్ళిపోకుండాను, ఆ విధంగా చెయ్యడంలో ఆయన భార్య ఆయనకు తోడ్పడకుండా వుండేందుకు వీలుగా భారత ప్రభుత్వం సంజయ్‌గాంధీ, ఆయన భార్య మేనకాగాంధీల విమానం లైసెన్సులను సస్పెండు చేసింది.

పౌర విమానయాన డైరెక్టర్ జనరల్ శ్రీ వి రామనుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ శిక్షణా లైసెన్సింగ్ డైరెక్టరు జూన్ 2 న ఆదు మాసాంతాలు వారి లైసెన్సులను సస్పెండు చేసినందుకు ఢిల్లీ హైకోర్టులో పవాలు చేస్తూ సంజయ్‌గాంధి, మేనకాగాంధీ దాఖలు చేసిన పిటిషన్లపై దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో పై విధంగా తెలియజేశారు.

తీవ్రమైన ప్రమాదాలు, విమానాలు ఢీ కొనడం ద్వారా పిటిషనరుతో సహా విమానంలోని వ్యక్తులకు, విమానానికి గగనమార్గంలో యిబ్బంది వుండే వ్యక్తులకు, ఆస్తులకు ప్రమాదం జరిగే అవకాశాలు లేకుండా చేసేందుకే పైన తెలిపిన ఉత్తరువులు ముందు 1977 జూన్ 2 న ఆయన పాసిపోర్టు విరిచివేయడం జరిగిందని సంజయ్‌గాంధి పిటిషన్‌కు సమాధానంగా దాఖలుచేసిన అఫిడవిట్‌లో సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

నూతన ఎక్స్‌ప్రెస్ గ్రూప్ పత్రికా ఉద్యోగుల సమ్మె

విజయవాడ జూన్ 26

ఇక్కడ ఎక్స్ ప్రెస్ గ్రూపుకు చెందిన పత్రికలైన ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ పత్రికల ఉద్యోగులు గత రాత్రినుండి సమ్మెను ప్రారంభించారు. ఈ పత్రికలు నేడు ఉదయం వెలువడలేదు

కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్ మేరకు తాత్కాలికభృతి చెల్లించాలని డిమాండు చేస్తూ ఈ పత్రికలలోని ఉద్యోగులు, కార్మికులు సమ్మె ప్రారంభించారు.

మధురైలో

మధురైలో కూడా ఎక్స్‌ప్రెస్ గ్రూపు పత్రికలైన ఇండియన్ ఎక్స్ ప్రెస్, దినమణిలోని మూడు వందల మందికిపైగా ఉద్యోగులు, కార్మికులు నేడు 6 గంటలనుండి నిరవధిక సమ్మెను ప్రారంభించారు.

కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్ మేరకు తాత్కాలికభృతిని చెల్లించాలని, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, మైదాపిలియర్ ఎక్స్ ప్రెస్ ఢిల్లీ కార్యాలయాలను తిరిగి తెరవాలని డిమాండు చేస్తూ సమ్మెను ప్రారంభించినట్లు ఈ రెండు పత్రికల ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ యం. కృష్ణమూర్తి ప్రకటించారు.

జూన్ 16 న ఒక రోజు సమ్మెను యిదే డిమాండుపై ఉద్యోగులు జరిపారు.

ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయీస్ యూనియన్ సంఘీభావం

హైదరాబాద్, జూన్ 26

తాత్కాలిక భృతిని చెల్లించాలని కోరుతూ ఎక్స్‌ప్రెస్ గ్రూపు ఉద్యోగులు, కార్మికులు జరుపుతున్న సమ్మెకు ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయీస్ యూనియన్ సంఘీభావాన్ని ప్రకటించింది

యూనియన్ అధ్యక్షులు శ్రీ వి నాగేశ్వరరావు సమావేశానికి అధ్యక్షత వహించారు

"ఈనాడు" పత్రికా ఉద్యోగులు జరుపుతున్న సమ్మెకు కూడా యూనియన్ మరో తీర్మానంలో సంఘీభావాన్ని ప్రకటించింది.

7,600 హెక్టార్లలో జీడిపప్పు తోటలు

రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్‌చే

విజయవాడ, జూన్ 20

కోస్తాజిలాలైన గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో 7600 హెక్టార్లలో సుమారు 550 లక్షల అంచనాతో రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ త్వరలోనే జీడిపప్పు తోటల ప్రాజెక్టును చేపట్టనున్నది.

ఈ విషయాన్ని దావట్ల వ్యవసాయ కాలేజీలో ఈనెల 20 నుండి 22 వరకు జరిగిన సదస్సులో రాష్ట్ర అడవుల చీఫ్ కన్సర్వేటర్ శ్రీ పి ఎస్. రావు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని జీడిపప్పు పరిశ్రమ ఒక వైపు 50 శాతం కోరతలు పాల్గొన్నారు.

అవసరాలనే తీర్చుతూ మరో వైపు కార్మికులను విదేశీయులను చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సదస్సును రాష్ట్ర వ్యవసాయ విద్యాలయ వైస్ చాన్సలర్ కృష్ణారావు ప్రారంభించారు.

జీడిపప్పు ఉత్పత్తిని, నాణ్యతను అవసరాన్ని వేదికపై పరిశ్రమ పతినిధులు వివరించారు

సదస్సులో వెలువడిన అభిప్రాయాలు పాల్గొన్నారు.

నక్సలైట్ ఉద్యమాన్ని అణచివేసే సాకుతో జరిగిన అమానుష చర్యలు

ప్రభుత్వ చట్ట వ్యతిరేక, దారుణ హింసా చర్యలకు కమ్యూనిస్టుపార్టీ తీవ్ర ప్రతిఘటన, ఆందోళన

(1)

"నక్సలైట్ ఖైదీ ఆంధ్రకి రక్షణ మే క్షమాదానం ప్రకటించాలని, అన్ని కుట్ర కేసులు, వారంట్లు ఉపసంహరించాలని, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్య వర్గం ఇటీవల విజయవాడలో సమావేశమై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

పుష్కరాల పేరట జరిగిన హత్యలు నక్స లైట్లపై చిత్రహింసలకు సంబంధించి విప్లవాత్మక విచారణ జరిపేందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించవని, భద్రత కమిషన్ వేసిని త్వరితం చేయాలని ఈ అభ్యర్థనలను, హత్యలకు కారకులని చెప్పిన వారందరినీ శిక్షించాలని కోరింది.

ఆంధ్రప్రదేశ్‌లో 1967 లో నక్సలైట్ ఉద్యమం ప్రారంభమైనప్పటి నుండి ఆంధ్రప్రదేశ్ ప్రజాతంత్రం అనుసరించిన దారుణ విధానం వివిధ దశలలో నక్సలైట్లపై అమానుష హత్యాకాండకు తీవ్ర ప్రతిఘటనకూడా వారి ప్రాణాల రక్షణకు వారి విధిదళకు కమ్యూనిస్టుపార్టీ నిరంతరం పోరాడుతూ వచ్చిన విషయం ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి విదితమే.

ఆంధ్రలో నక్సలైట్లఉద్యమస్వభావంగురించి మొట్టమొదటిసారిగా యువతరాన్ని హెచ్చరించిన వారిపట్ల ప్రభుత్వం అవలంబించిన తప్పు విధానం గురించి ఖండించినవే నక్సలైట్లకు కూడా వారు పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేసింది దేశ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్ ఘోష్ పత్రికా ప్రకటన విడుదల చేసింది.

నక్సలైట్ ఉద్యమ స్వభావం

1967 అక్టోబరు 31 న లేదిడి గ్రామంలో భూస్వాములు ఇద్దరు కమ్యూనిస్టు కార్యకర్తలను కాల్చివేసారనే శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్ల సాయుధ పోరాటం ప్రారంభమైంది.

1968 మార్చిలో "పెద కరజ" అనే గ్రామంలో పోలీసులకు, నక్సలైట్ సాయుధ దళాలకు మధ్య ముఖాముఖి కూడా సంపూర్ణమయింది.

1968 జూన్ 28 న లేదిన భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య "ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ ఉద్యమం" అన్న పేరిట ఒక ప్రధాన వ్యాసం వ్రాశారు. అందులో వారి ఒక ప్రధాన అభిప్రాయాలను ఇవిధి పునర్నిర్వచించడం అవసరం.

"అత్యంత క్రియాశీలురైన విద్యార్థి యువజన కార్యకర్తలు మార్క్సిస్టుపార్టి నుండి నక్సలైట్లలోకి చేరిపోయారని గుర్తించవలసిన ఉన్నది. వారందరూ కమ్యూనిస్టు ఆశయాలతో ఉత్సాహితులైనవారు. సాయుధ పోరాటం వైపుకు ఆకర్షించబడిన వారూనూ. వైద్య విద్యార్థులు, ఇంజనీరింగ్ విద్యార్థులు, విద్యార్థినులతో పాటు అనేక మంది విద్యార్థి కార్యకర్తలు గిరిజనుల విముక్తికోసమైన ఉద్యమానికి దోహదం చేయడానికి సాయుధ పోరాటంలో పాల్గొనడానికి అడవులకు వెళ్ళారు నాళ్ళంతా చిత్తశుద్ధిగల వారు. అయితే తప్పుదారి పట్టిందుండేవారు. నక్సలైట్లు ఏ విధంగా చూసినప్పటికి పంథా వ్యతిరేకులు కారు అమెరికన్ ఏజెంటరీ (సి ఐ ఎ) సంస్థ యొక్క ప్రభావంతో కావు కేంద్ర నేర పరిశోధక శాఖ వలకులలో ఉన్న వారిని గాని అనడానికి వీల్లేదు కొంత మంది మార్క్సిస్టు వాయుకులు తాము పేర్కొనడం విచారకరం"

నక్సలైట్లు వారి నాయకులు తప్పు దోవలో పడిన చేత తప్పులు తప్పనితే కొందరు మార్క్సిస్టు నాయకులు ఆ నాడు రాజకీయ కక్షతో నక్సలైట్ల నాయకులను, ఐ ఎ ఐ అంటూ ముద్ర వేయడం విచారకరమని శ్రీ రాజేశ్వరరావు హెచ్చరించిన విషయం గమనార్హం.

నక్సలైట్లకు విజ్ఞప్తి

నక్సలైట్ల ఉద్యమ రూపురేఖల గురించి శ్రీ రాజేశ్వరరావు ఆ నాడే సకారణంతో సరియైన హెచ్చరిక కూడా చేసి ఈ సందర్భం పొందినది నక్సలైట్ల నాయకులను పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

"22 ఏళ్ళపాటు చైనాలో సాగినట్లు దీర్ఘకాలికమైన సాయుధ గెరిల్లాయుద్ధం నేటికాలంలోకి జరిగినజయంపొందే అవకాశం దేశమాత్రంలేదు ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం సాగుతున్న ఉద్యమం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాలకంతకూ వ్యాపించి పట్టణాలను చుట్టుముట్టి చైనాలో వలే అంతిమ విజయం సమకూరి పోతున్నదా...పూర్వం తెలంగాణాలోను. ఆంధ్ర ప్రాంతంలోను మరం నడిపిన ఉద్యమంతో పోల్చితే ప్రస్తుతఉద్యమం చిన్నదే... నక్సలైట్ ఉద్యమం ఒక పెద్ద ప్రజా పెల్లుపు వుపాదిమీద ప్రారంభం కాలేదు...ఇది చైనాలవలె "అంతిమ విజయం చేకూర్చలేదు. భారత దేశంలో ఏ విప్లవమైనా గ్రామీణవర్గ నాయకత్వం క్రిందనే విజయం పొందుతుంది..."

"అసలు నక్సల్‌బరీలోనే చివరకు ఏం జరిగింది? అక్కడినుండి అది మిగిలిన ప్రాంతాలకు వ్యాపించలేదు. కాని గవర్నరు పాలన వచ్చి విర్యంద విధానం విజృంభించే వరకి అక్కడి ఉద్యమం అణగిపోయింది... ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిన ప్రాంతాలలో జరిగే నక్సల్‌బరీ ఉద్యమం కూడా అలాగే అయిపోతుంది...

...నక్సల్‌బరీ మిత్రులు తొక్కిన మార్గం అభివృద్ధి విరోధక శక్తులకూ, భూస్వాములకూ రక్త పిపాసులయిన వడ్డీ వ్యాపారులాంటి దోపిడీదారులకు ఉపయోగ పడుతుంది. ప్రజలను గందరగోళ పరచి, వారి దృష్టిని మరల్చి, కమ్యూనిస్టు ఉద్యమా అభివృద్ధికు శక్తులకు వ్యతిరేకంగా పోరాడేందుకూ ఉపయోగపడుతుంది. ఈ నక్సల్‌బరీ ఉద్యమంవల్లనే వాళ్ళు, దేవుడు వరమిచ్చినట్లు పంతోషిస్తున్నారు. నక్సల్‌బరీ వాదులు మన పంథా యొక్క తీవ్ర దుష్పరిణామాలను గురించి ఆలోచించాలి.

..."తప్పుడు మార్గంలో నడిచి శక్తి యుక్తులను వృథా చేయకుండాన్న శక్తి పంథామయిన ప్రజా ఉద్యమాలో పాల్గొనబరిస్తే మనమందరం ముందుకు సాగవచ్చును. కాంగ్రెసును, ఇతర అభివృద్ధి విరోధక పార్టీలను వోడించవచ్చును. విప్లవాత్మకమైన ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించగలం. మనమందరం కలిసి నడిస్తే అయిస్తాం."

నక్సలైట్ల గురించి వారి రాజకీయ సిద్ధాంత అవగాహన గురించి ఇంత సుస్పష్టంగా శ్రీ రాజేశ్వరరావు వ్యాస భాగాలను పేర్కొన్నారు. ఏ ఏ ఉద్యమాలు ఏ ఏ పరిస్థితులు

అటవీ భూములపై కబ్జా వున్నవారికి పట్టాలు

ఉట్నూరు తాలూకా కమ్యూనిస్టు సమితి సర్వసభ్య సమావేశం డిమాండ్

ఉట్నూరు జూన్ 26

1969 వరకూ అటవీ భూములపై కబ్జాలున్న ప్రతి ఒక్కరికి పట్టాలు యివ్వాలనీ ఇన్నటివరకూ అటవీ భూములపై కబ్జాదారులుగా వున్న వారిని బేదఖల్ చేయకూడదని ఈనెల 10న జరిగిన తాలూకా కమ్యూనిస్టు సమితి సర్వసభ్య సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ఆదిలాబాదుజిల్లా ఉట్నూరు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం లింగాపూర్ గ్రామంలో శ్రీ జోత్య అధ్యక్షతన జరిగింది

ఈ సమావేశానికి సభ్యులు 200 మంది హాజరైనారు జిల్లా కార్యదర్శి శ్రీ శంకర రావు రాజకీయ నివేదిక ఇచ్చారు. తాలూకాలో పేద గిరిజన, హరిజన రైతాంగంపై అటవీశాఖవారు చేస్తున్న దౌర్జన్యాలను విమర్శించారు. తక్షణమే వాటిని ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

తాలూకా కార్యదర్శి శ్రీ బిస్సిలాల్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పేదల అభ్యున్నతికి కృషి చేసిందని అన్నారు.

జి.వి. దాస్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు, రైతులు కలిసి అటవీశాఖాధికారుల దమన నీతికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు.

ఉట్నూరు తాలూకాలో 1959 సం॥ నుండి పేద గిరిజన, హరిజనులు ప్రభుత్వ భూములను కాస్తు చేస్తున్నారు. ప్రభుత్వం 1968 లో పోరంబోకు భూములను మహామహా భూములుగా ప్రకటించి 1964 వరకు కాస్తు చేసినవారికే పట్టాలు ఇవ్వటానికి అంగీకరించినది. దీనివల్ల ఈ తాలూకాలో వేయి కుటుంబాలవారు నిరాశీయులు అవుతారు. వారు మహారాష్ట్ర నుండి వచ్చిన వారని ప్రభుత్వం మొండి వాదనలు చేస్తూ పేద గిరిజన, హరిజన రైతులను బేదఖలు చేస్తూంది, అటవీశాఖాధికారులు పేద రైతాంగంపై నివర్తిత దౌర్జన్యాలకు పూనుకొని విపక్షణ లేకుండ కొట్టుతున్నారు. కావున, 1969 సం॥ వరకు అటవీ భూములపై కబ్జా ఉన్న ప్రతివారికి పట్టాలు ఇవ్వాలని ఇప్పటివరకు అటవీభూములపై కబ్జాదారులుగా ఎందరున్నారో వారందరికి బేదఖలీ చేయకూడదని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది.

మెదక్ జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం

మెదక్, జూన్ 25

మెదక్ జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 19 న శ్రీ ఎ. గురువారెడ్డి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ పై. వి. కృష్ణారావు సమావేశానికి హాజరయ్యారు.

సమావేశంలో విద్యాణ నివేదికను జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. కె మొయినుద్దీన్ సమర్పించారు. సమావేశంలో పార్టీ ఆర్థిక పరిస్థితిని గురించికూడా చర్చించారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న అవక తవక విధానాలు ఆహార ఉత్పత్తులు, నిత్యావసరాల వస్తువుల ధరలు పెరుగుదలకు దారి తీసాయని సమావేశం విమర్శించింది.

ఇక ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా భూసంస్కరణలను అమలు పరచాలని సమావేశం డిమాండ్ చేసింది

ప్రజా కమిటీలచే భూముల పంపిణీ

మార్క్సిస్టుపార్టి రైతుసంఘం విజ్ఞప్తి

హైదరాబాద్ జూన్ 26

మిగులు భూములు, ప్రభుత్వ భూముల స్వీకరణ పంపిణీకి భూతగాదాల పరిష్కారానికి తాలూకా, జిల్లా స్థాయిలో అన్ని రాజకీయ పక్షాల, ప్రజాసంఘాల ప్రతినిధులతో కమిటీలను ఏర్పరచాలని మార్క్సిస్టుపార్టీకి సంబంధించిన అఖిల రైతుసంఘం వ్యవసాయ కార్మికసంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి.

భూసంస్కరణల అమలును సత్వరపరచి మిగులు భూములు, బంజరు భూముల పంపిణీకి చర్యలు చేపట్టాలని 38 ఇ కింద గల భూములన్నింటికి పట్టాలివ్వాలని తెలియచేసింది.

ఈ నెల 21 వ తేదీన యిక్కడ జరిగిన ఉభయ పక్షాల సంయుక్త సమావేశంలో రాష్ట్ర రైతుసంఘం, వ్యవసాయ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపరిష్కారం 7 అంశాలతో కూడిన ఒక మెమొరాండాన్ని రెవిన్యూ మంత్రికి, హోంశాఖామంత్రికి, హరిజన సంక్షేమ చేతి పరిశ్రమ మంత్రులకు సమర్పించింది.

రైతుసంఘ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు శ్రీ వి. ఎస్ రెడ్డి శ్రీ ఉద్దండం జగన్నాథం వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కొంటాల సత్యనారాయణ నేతృత్వంలో జరిగిన సమావేశంలో పట్టాల్ల కి సమర్పించిన మెమొరాండంలో అంశాలను వివరించారు

నవభారత్ పెరోలియమ్ యాజమాన్యంతో ఒప్పందం

కార్మిక నాయకులు శ్రీ కొమరయ్య ప్రకటన

కొత్తగూడెం జూన్ 26

నవభారత్ పెరోలియమ్ ఎంప్లాయీస్ యూనియన్‌కు మేనేజిమెంటుకుమధ్య బోనస్ కరువుభత్యం విషయంలో జరిగిన ఒప్పందాన్ని గురించి యూనియన్ అధ్యక్షులు శ్రీ కొమరయ్య ఒక ప్రకటనలో వివరించారు.

ఆ ప్రకటనలో ఇలా తెలుపబడింది :

బోనస్, కరువుభత్యం చెల్లింపు విషయంలో వరంగల్ డిప్యూటీ లేబర్ కమిషనర్ ముందు జనవరి 15 న యూనియన్ లేవనెత్తిన వివాదంలో డిప్యూటీ లేబర్ కమిషనర్ ఈనెల 20 న మధ్యవర్తిత్వం జరిపగా, మేనేజిమెంటు, కార్మికుల మధ్య ఒప్పందం కుదిరింది.

ఆ ఒప్పందం ప్రకారం 1977 జనవరి నుండి కరువుభత్యం మొదటి వాయిదాగా నెలకు 50 రూపాయల చొప్పున, 1978 జనవరి నుండి రు 30 చొప్పున మొత్తం 80 రూపాయలు కార్మికులకు చెల్లింపబడుతుంది.

బోనస్ విషయంలో కేటాయింపబడానికి లభించే మిగులు లేకపోవడం వలన 76 మంది కార్మికులకు ఒక నెల వేతనం చొప్పున అడ్వాన్సుగా చెల్లింపబడుతుంది ఈ మొత్తాన్ని భవిష్యత్తులో బోనస్ చెల్లించాల్సివుంటే ఆ మొత్తంనుండి గాని లేక కార్మికుల వేతనాలలో మరల వాయిదాల రూపంగాను తిరిగి రాబట్టుకోవడం జరుగుతుంది.

ఈ ఒప్పందం 1979 జూన్ వరకు అమలులో వుంటుంది.

పంచవర్షాలలో మేనేజ్‌మెంటు తరపున రిటైరెంట్ డైరెక్టర్ శ్రీ వున్నయ్య, ప్రొడక్షన్ మానేజరు పెంటెడు, ఎస్టాబ్లిషర్ ఇంజనీరు శ్రీ రత్నారావు, యూనియన్ ప్రతినిధులు శ్రీ కొమరయ్య, వి. నాగేశ్వరరావు శ్రీ ఇ వెంకటేశ్వర్లు, శ్రీ ఎస్. వెంకయ్య పాల్గొన్నారు.

తాండూరు సమస్యల పరిష్కారానికై కలెక్టర్‌కు విజ్ఞప్తి

బెల్లంపల్లి, జూన్ 23

ఆదిలాబాద్ తాలూకా తాండూరు గ్రామములో జనాలకు తగిలేట్లుగా ఎర్రాటు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మంచినీటి వసతులు కొన్ని వాడలకు మాత్రమే వేయటం, హరిజనవాడ బైస్తవాడలకు వెళ్ళుకోవటం, వేసిన వసతులు కూడ పరిగ్గ పడకపోవటంవల్ల నీటి కొరకు గ్రామములో చాల ఇబ్బంది పడుతున్నారు.

ఎంగ్లేజీ బొగ్గు గనులు తాండూరు గ్రామానికి సమీపములో ఏర్పడినందువల్ల దూరప్రాంతాల నుండి వచ్చిన కార్మికులు ఇండ్లు కట్టుకొని, కిరాయిలకు తీసుకొని ఉద్యోగాలు చేస్తున్నారు వీరికి చౌక దుకాణాలలో వస్తువుల కొనుగోలుకు రేషన్ కార్డులు లభించలేదు స్థానికంగా వున్న వాండికూడా చాల మందికి రేషన్ కార్డులు లేవు దీనివల్ల అధికసంఖ్యాకులైన ప్రజలకు బియ్యం, గోధుమ, సంబారు, చౌక దుకాణాల్లో లభించడంలేదు.

గ్రామాలలో విద్యుత్ ఉంది. వాడవాడలకు స్తంభాలు పాతి సంవత్సరాలు గడుస్తోంది వైరింగ్ కనెక్షన్ పరిగ్గాలేక అధికారుల నిర్లక్ష్య వైఖరుల వల్ల విద్యుత్ ఉండి కూడ లైట్లు వెలుగక నుమారు 10 వేల మంది ప్రజలు గాఢాంధకారంలో వే వుంటున్నారు.

పై సమస్యలను త్వరలో పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని అదిలాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఎస్ కలెక్టర్‌కు తహసీల్దార్‌కు జిల్లా యువజన సమాఖ్య సహాయ కార్యదర్శి శ్రీ జి. మల్లేశ్ మెమోరాండాలు సమర్పించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధికి రు. 9,682

పొగాకు కార్మికులచే

ఒంగోలు, జూన్ 24

ముఖ్యమంత్రివరద సహాయనిధికి ఐ ఎన్ టి. డి డివిజన్ ప్రకాశంజిల్లా త్రోవగుంట ఐ.టి.సి. కంపెనీ కార్మికులు రు. 9 682 మ జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. వి. విద్యానాథ అయ్యర్‌కు చెక్కురూపంలో ఈనెల 16 వ తేదీన త్రోవగుంటలో అందజేశారు. కార్మికుల యూనియన్ కార్యదర్శి శ్రీ టి. గంగయ్య చెక్కును అందజేశారు. కలెక్టర్ శ్రీ విద్యానాథయ్యర్, వర్సనల్ సెక్రటరీ శ్రీ ఆర్. ఏ. శాస్త్రి కార్మికులను అభినందిస్తూ ప్రసంగించారు పొగాకు సూపరింటెండెంట్ శ్రీ ఎం. వి. రంగారావు వందన సమర్పణ చేశారు. (వి. వి.)

గ్రామీణాభివృద్ధి పై ప్రభుత్వం శీతకన్ను

శాసనసభలో విమర్శ

హైదరాబాద్ జూన్ 25

గ్రామీణాభివృద్ధివల్ల ముఖ్యంగా వారి ఆర్థిక పరిస్థితి రంగాలపట్ల ప్రభుత్వం చిన్నచూపుతో వ్యవహరిస్తోందని శాసనసభ బడ్జెట్ చర్చలో మొన్న వెలుపడు విమర్శించాడు.

ఎమర్జెన్సీలో చిన్న వయసుగల వారికి కటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారని శ్రీ సయ్యద్ హసన్ (జనతా) అన్నాడు.

తెలి తాలూకాకు సంబంధించినంత వరకూ భూమిలేని పేదలకు భూముల సంపాదన కాయితాలమీదే మిగిలి పోయిందన్నాడు.

ఈ తాలూకాలో విద్యుదీకరణ అవసరమని శ్రీమతి ఇందిర అన్నాడు.

అపకీర్తి విద్యుదీకరణ అపకీర్తి నిరోధక బ్యూరోలనే అపకీర్తి పేరుకున్నవి కనుక దానిపై పర్యవేక్షణకు మరొక సంస్థ కావాలని శ్రీ దామోదరరావు అన్నాడు.

గుంటూరు జిల్లా కాడిగుండలో 500 ఎకరాల చెరువు తగ్గట్టు ప్రాంతాన్ని రిజర్వాయర్‌గా మార్చి వరకాన్నివదులుకొని వాలగు పొట్టాలుగా ఆ ప్రాంతాన్ని సాగు చేస్తున్నవారందరికి అన్యాయంగా తొలగించారని శ్రీ జి వి కృష్ణయ్య కోరారు.

శ్రీ వెంగళరావు పాలన కేవలం వ్యక్తి పూజకు దారితీస్తోందని కుమారి కమల [కాం] అన్నారు నల్గొండజిల్లా వాడువలిలో సిమెంటు ఫ్యాక్టరీకోసం చిరకాలంగా జరుపుతున్న డిమాండ్‌ను పెడచెవిని పెట్టారన్నారు గిపేవాడికే చెప్పి అన్నమాట వినాలంగానే మిగిలిపోయింది గిత కార్మిక సహకార సంఘాలు వెనకటి సంవత్సరాల వరసతి గిలవారి చేతిలో మిగిలిపోయాయన్నారు.

హామీలను కాలదన్నుతున్న ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని శ్రీ సి కోటయ్య [కాం] అన్నారు. రాష్ట్ర బడ్జెటు కేంద్ర బడ్జెటు కంటే ఏమాత్రం మెరుగా లేదని చెప్పారు.

రాష్ట్రంలో పోలీసు అత్యాచారాలు నానాటికీ పెరుగుతున్నాయని శ్రీ ఎం వానాదాస్ [కాం] అన్నారు

కొచ్చిన్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ మృతి

కొచ్చిన్, జూన్ 26

కొచ్చిన్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరీ శ్రీ ఎస్ కె వజేశ్వర్ గత రాత్రి తిరువనంతపురంలోని ప్రభుత్వ అతిథి గృహంలో గుండెపోటు వచ్చి మరణించారు ఆయన వయస్సు 63 సంవత్సరాలు

నేటిమధ్యాహ్నం ఆయన లౌకికకార్యాలకి ఇక్కడ అంత్యక్రియలు జరిగాయి.

ప్రముఖ కళాకారుడు లెక్చరర్ శ్రీ వాయల పంతులు మృతి

నర్సాపురం, జూన్ 26

నర్సాపు గోదావరిజిల్లా నర్సాపురం శ్రీ వై. యస్. కాలేజీలో మమారు 7 సంవత్సరాలుగా తెలుగు లెక్చరర్‌గా పనిచేస్తున్నారు అనేకనాటకాలు, నాటికలరోరంగస్థలపటుడుగా పేరుప్రఖ్యాతులార్జించినశ్రీవి. వాలయపంతులు జూన్ 21 వ తేదీన గుండెపోటువల్ల అకస్మాత్తుగా మృతి చెందారు.

హాస్యంప్రధ్యానసీను. దుర్యోధన, మొదలైన పాత్రలకి అద్భుతంగా నటించటంతోపాటు "లేపాక్షి" పోటీ నాటకాలలో ఉత్తమ నటునిగా ఎన్నికయ్యారు.

"జ్వాలా శిఖలు"లో కథపాత్ర అయన పెట్టిన జనం నచ్చిన మరో పాత్ర.

రంగస్థలి మండి రంగుల తెరవరకు పరిచయమైన వీరు "కాల్లేది కావుం"లో కరణం పాత్ర నటించారు.

ప్రజానాట మండలి, ఇప్కాస్ మొదలైన సంస్థల ఉత్సాహంతో పని చేశారు.

వీరి స్వగ్రామం తెనాలి వద్ద బొద్దులూరు పాడు వీరి వయస్సు 53 సంవత్సరాలు. 5 గురు కుమార్తెలు, ఒక కుమారుడు. భార్య వున్నారు. వారి కుటుంబానికి నర్సాపురం పట్టణ ప్రజానాట్యమండలి తాత ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేసింది.

సోషలిస్టు ప్రపంచం ముందంజ

శ్రీ పరాత్పరరావు అభిభాషణ

చింతలపూడి, జూన్ 26

వివిధ జీవనరంగాలలో సోషలిస్టు ప్రపంచం అగ్రభాగంలో వుందని ఇటీవల ఇక్కడ జరిగిన వర్షానసభలో ప్రముఖ డాక్టరు, శాంతి సంపీభావ సంఘ నాయకులు అయిన డాక్టర్ పరాత్పరరావు ఉద్ఘాటించారు.

పోలెండ్ రాజధాని నగరమైన వార్సాలో జరిగిన ప్రపంచ శాంతి సంపీభావ మహాసభలో పాల్గొని ఇటీవలనే తిరిగి వచ్చిన శ్రీ పరాత్పరరావు, శ్రీ గూడవల్లి నాగేశ్వరరావుల సన్మానసభ ఇటీవల జరిగింది.

సభకు శ్రీ ముర్లింగి రామకృష్ణారెడ్డి అధ్యక్షతవహించారు. తాలూకా ఇప్కాస్ ఉపాధ్యక్షులు శ్రీ గార్లపాటి సత్యనారాయణ తొలుత స్వాగతం పలికారు.

వివిధ ప్రజా సంఘాలవారు శ్రీ పరాత్పరరావు, శ్రీ నాగేశ్వరరావులను పుష్పమాలలంకృతులను చేసి సన్మానించారు.

సభలో పోలెండ్ పర్యటనా విశేషాలను శ్రీ పరాత్పరరావు, మహాసభ నిర్ణయాలను శ్రీ గూడవల్లి నాగేశ్వరరావు వివరించారు.

యర్రగుండపల్లి గ్రామంలో కూడా శ్రీ పరాత్పరరావు శ్రీ గూడవల్లి నాగేశ్వరరావుల సన్మానసభ జరిగింది.

నవభారత జనరల్ బేడింగ్ కంపెనీ సిబ్బంది మహాసభ

వంగిడిలో

వంగిడి జూన్ 26

ఈనెల 16 వ తేదీన కొత్తూరు తాలూకాలో వంగిడిలో నవభారత అండ్ జనరల్ ట్రేడింగ్ కంపెనీ వర్కర్స్ అండ్ స్టాఫ్ యూనియన్ మహాసభ అమరజీవి పొట్టి శ్రీరాములు హాలులో దాదాపు 1000 మందితో జరిగింది. రాష్ట్ర పురాకు కార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ మూరాం సుబ్బారావు జండా ప్రతిష్ఠాపన చేశారు.

రాష్ట్ర పురాకు కార్మిక నాయకులు శ్రీ పి హెచ్. రామమోహనరావు వరిదయ వాక్యాలతో సభ ప్రారంభించారు. సభకు రాష్ట్ర కార్మిక నాయకులు శ్రీ మారెళ్ళ నరసింహారావు అధ్యక్షత వహించారు. సభకు గుంటూరు, అన్నదేవరపేట ముంతకవలి - ముగుళ్ళ ప్రాంతాల నుండి సౌహార్ద ప్రతినిధులు వచ్చారు

శ్రీ మారెళ్ళ ప్రసంగం

శ్రీమారెళ్ళ తమ అధ్యక్షోపన్యాసం యిస్తూ వంగిడి బ్రాంచి యూనియన్ వల్ల ఎర్పాటు జరిగింది, మేనేజిమెంటు వారి జేబు సంఘం వారు చేసిన అనేక ప్రయత్నాలు తమ్ము చేసిన నిజమైన కార్మిక సంఘం ఎర్పాటు చేసుకొన్న కార్మికులకు అభినందనలు తెలియజేస్తూ, సంఘాన్ని మరింత పటిష్టమొనర్చుకోవలసిందిగా కోరారు. ఎ పి. టి యు సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. వి. ఎస్. కవర్తి తమ ప్రారంభోపన్యాసమిస్తూ నవభారత కంపెనీ వంగిడిబ్రాంచి మేనేజిమెంటువారి జేబు సంఘం ప్రతినిధులు చేస్తున్న కార్మిక వ్యతిరేక దోరణులు తీవ్రంగా ఖండిస్తూ, అన్నదేవరపేట మాజీ ఎమ్మెల్యే అల్లూరి సర్వారాయుడు కొలంచెర్ల ఫ్యూడల్ ఆలోచనతో కార్మికులు తమ హక్కులు సాధించుకోవటకు ఏర్పరచుకొన్న సంఘాన్ని నాశనం చేయటకుచేసిన అన్ని ప్రయత్నాలు అనతయం పాలయినవని కార్మికులు పరింత కట్టుబాటుతో వుండాలని వంగిడి బ్రాంచి కార్మిక సంఘానికి ఎ.ఐ.టి.యు.సి. అనుబంధ సంఘాలు అండదండలు ఎల్లవేళలా వుంటాయని తెలియజేశారు.

సభలో కె బాపయ్య విస్తృత పొదువు పద్దం పేరుతో ప్రభుత్వం తీసుకొన్న దిబ్బ తిప్పణం తిరిగి యివ్వవలసిందిగాను, విశాఖ, గుంటూరులలో ప్రావిడెంటుఫండు కార్యాలయాలు తక్షణం ఏర్పాటు చేయాలని, నవభారత్ అండ్ జనరల్ ట్రేడింగ్ కంపెనీ వర్కర్స్ అండ్ స్టాఫ్ యూనియన్‌తో జరుగుచున్న అగ్రిమెంటు ప్రకారం కార్మికులకు అమలు జరుపవలసిందిగాను ప్రభేదం పెట్టిన తీర్మానాలు. రాష్ట్ర సంఘ కోశాధికారి శ్రీ ప్రకాశరావు బలపర్చుతూ మాట్లాడిన అనంతరం తీర్మానాలు ఎకగ్రీవంగా ఆమోదించారు.

సూర్యం ప్రసంగం

రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సూర్యం మాట్లాడుతూ కార్మికుల హక్కులు రక్షణ కొరకు మన రాష్ట్రసంఘం అండనుండలు ఎల్లప్పుడూ వుంటుందని, ఎక్కడ గ్రామాల్లో యున్న పురాకు కంపెనీల్లో కూడ కార్మికసంఘ నిర్మాణం చేయుటకు అంతా కలసి పని చేయవలసిందిగా కోరుతూ. వంగిడి బ్రాంచి యూనియన్ దినదినాభివృద్ధి పొందాలన్న ఆకాంక్షను వ్యక్తపరిచారు

తదుపరి 33 మందితో కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులు : శ్రీ పి హెచ్ పి. రామానుజాచారి, ఉపాధ్యక్షులు : శ్రీ పి. సూర్యారావు శ్రీమతి కాడి సత్యవతి. ప్రధాన కార్యదర్శి : శ్రీ దుగ్గిరాల గోపాల కృష్ణ. సహాయ కార్యదర్శులు : శ్రీ కె బాపయ్య, శ్రీ ఎమ్. కొండయ్య, కోశాధికారి : కె. గంగరాజు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డారు.

మహాసభ జయప్రదంగావటానికి శ్రీయుతులు పంది సత్యం బొల్లా మూర్తయ్య వెరకు వెంకయ్య, అరివాలు, సూర్యారావు, కుప్పాల సూర్యారావు బలను సత్యనారాయణ, మద్దాల జాన్, గంగరాజు, కె. బాపయ్య, అవారి, గోపాలకృష్ణతో కూడిన కమిటీ నాయకత్వాన కార్మికులు ఉత్సాహంగా కృషి చేశారు.

పిట్టంబండలో దొంగతనం

సొత్తు పోలీసుల స్వాధీనం

వినుకొండ జూన్ 25

గుంటూరుజిల్లా వినుకొండ తాలూకా పిట్టంబండ గ్రామంలో ఇటీవల శ్రీ యార్లగడ్డ శేషయ్యగారి అల్లుడి ఇంట్లో పోటు వెంకయ్య అనే దొంగపడి రు. 1250 నగదు, బట్టలిళ్ళ వాచి మొత్తం రు. 1600 విలువ గలవి కాజేశాడు

వినుకొండ పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. పేరయ్య ఆధ్వర్యాన పోలీసులు దాడి చేసి కంచర్లో దాగుడిన సొత్తును వాడ తక్కంగా స్వాధీనం చేసుకొని నరసరావుపేట వన్నుకాస్ జ్యూడిషియల్ మేజిస్ట్రేటు కోర్టుకు తేసు పెట్టారు.

వ్యభిచారిణులకు శిక్షలు

వినుకొండలో వ్యభిచార గృహంపై దాడిచేసి, పోలీసులు పెట్టిన కేసులో ఐదుగురికి నెల రోజుల చొప్పున వినుకొండ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శిక్ష విధించారు.

2 వ తేదీన ముగురికి, 12 వ తేదీన మరో యిద్దరికి రు. 59 చొప్పున జరిమానా వేశారు.

ప్రేలుడు పదార్థాలు పోలీసుల స్వాధీనం

వినుకొండ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ యస్. పేరయ్య ఆధ్వర్యాన పోలీసులు ఈనెల 16వ తేదీ తెల్లవారు ఝామున దాడి చేసి దాసపరపు రమణారెడ్డి అనే అతని మండి 185 డెటొనేటర్లు (ప్రేలుడు పదార్థాలు) 6 రీళ్ళ వత్తులను స్వాధీనం చేసుకొని అతనిని రిమాండ్‌కు పంపారు.

2 వేల రూపాయల విలువగల యీ వస్తువులను అమ్మిన ముద్దాయి యక్కల పాండు పరారీలో వున్నాడు. కేసు దర్యాప్తు కొనసాగుతున్నది. (వి. వి.)

లేగుంటపాడులో అగ్నిప్రమాదం

కోవూరు, జూన్ 26

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా లేగుంటపాడు హరిజనవాడలో ఈ నెల 21 వ తేదీ సాయంత్రం అగ్నిప్రమాదం జరిగింది.

వేసవికు చెందిన 5 ఇళ్ళు అగ్నికాహుతి పోయాయి.

గాదెపాడులో 48 ఇళ్ళు దగ్ధం

ఇల్లెందు, జూన్ 26

ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకా కోమట్లగూడెం శివారు గాదెపాడు గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి 48 ఇళ్లు కాలిపోయాయి.

54కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారు. ఇల్లెందు అగ్నిమాపక కేంద్రం వారు వచ్చి మంటలను ఆర్పువేశారు.

స్థానిక తహశీల్దారు శ్రీ డి. ఎ. కృష్ణ అగ్నిబాధితులకు రు. 120 చొప్పున సంపిణీ చేశారు.

గుంటూరుజిల్లాలో 15 హాస్టళ్ళ నిర్మాణం

గుంటూరు జూన్ 26

గుంటూరుజిల్లాలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూలు తెగలు తదితర బలహీన వర్గాల వారి పుయోగార్థం ఒక్కొక్కటి 15-క్షల రూపాయల వ్యయంతో 15 హాస్టళ్ళు ఈ విద్యాసంవత్సరంలో నిర్మించనున్నట్లు జిల్లా వరిషన్ అడ్వయిజరీ కమిషన్ సమావేశంలో జిల్లా కలెక్టరు శ్రీ మోహన్ కందా వెల్లడించారు.

గుంటూరుజిల్లా వరిషన్ అడ్వయిజరీ కమిటీ సమావేశం యిలా జరిగింది

రాష్ట్ర రవాణా శాఖామాత్యులు, జిల్లా వరిషన్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షులు శ్రీ చేబ్రోలు హనుమయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు

జిల్లా కలెక్టరు శ్రీ మోహన్ కందా మాట్లాడుతూ షెడ్యూల్డు కులాలు షెడ్యూల్డు ట్రైబులు మున్నగు బలహీన వర్గాల వారిలో స్వంత ఇళ్ళ స్థలాలు లేనివారి జాబితాను రెవిన్యూ డిపార్టుమెంటువారు జిల్లా స్థాయిలో తయారు చేస్తున్నట్లు చెప్పారు.

షెడ్యూలు కులాల షెడ్యూలు తెగలకు చెందినవారందరికి వీలైనన స్థలములో ఎర్పరచటకు ప్రభుత్వం వద్దనుంచి విధులను అతి త్వరలోనే పొందనున్నట్లు తెలిపారు.

రైతుల దాన్యమునకు గిట్టుబాటు ధర లభించుటకు వీలుగా పుడ్ కార్పొరేషన్ అధికారులతో సం వదించనున్నట్లు జిల్లా కలెక్టరు వాగ్దానం చేశారు.

తాలూకా స్థాయిలో వివిధయాదుకు కార్మికులను ఎర్పరచి విద్యావసర వస్తువుల ధరలను ఎప్పటి కప్పుడు జిల్లా వరిషన్ అడ్వయిజరీ కమిటీకి గతంలోలాగే పోల్చిన వివరములతో ఇకముందునుండి జరుగు సమావేశములకు సమర్పించనున్నట్లు కలెక్టరు వివరించారు.

కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ మందపాటి నారాయణరెడ్డి సంవగిస్తూ మెట్టవారి సాగు భూములను మేట్టవ్యాపార వంటభూములలో అధికంగా విధించిన పేట పాలుదల సమ్ము రద్దు చేయాలని కోరారు.

శాసన సభ్యులు శ్రీ చుక్కాపీటర్ పాల్ మాట్లాడుతూ తాలూకా స్థాయిలో వివిధయాదుకు కార్మికులను ఎర్పరచాలని, పాఠశాలలో విద్యార్థులకు పెట్టుపుస్తకములు దొరుకుటకు గాను విద్యాశాఖాధికారులు ప్రభుత్వం కిట్టు పుస్తకములను ఎక్కువమంది డీలర్లకు ఇచ్చి అమ్మించాలని కోరారు.

శాసన సభ్యులు శ్రీ యెర్రపాటి వెంకటరావు మాట్లాడుతూ రైతుల వద్దనుంచి కొనుగోలుచేసిన ధాన్యమునకు ప్రభుత్వం గిట్టుబాటుధర ఇవ్వటం చాల అవసరమని వాదించారు.

అధికారులు అనతికాలములోపాటు జిల్లా రెవిన్యూ అధికారు శ్రీ పి. వెంకటేశ్వరరావు జిల్లా వరిషన్ కార్యదర్శి శ్రీ పి హెచ్. వెంకటరత్నరాజు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రణాళికలులేని జనతా పార్టీ ప్రకటనలు

బెల్లంపల్లి, జూన్ 26

వచ్చే సంవత్సరాల్లో నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని చెప్తూ ప్రణాళికలులేని ప్రకటనలుచేస్తూ మోసపుచ్చే భారీ నర్మకమైన వ్యతిరేక ప్రకటనలు చేస్తున్న జనతాపార్టీ నాయకులను ప్రజా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ వి. గంగారావు ఇటీవల అసిహాబాద్‌లో జరిగిన బహిరంగసభలో తీవ్రంగా విమర్శించారు. ఇలాంటి నిరుద్ధ ప్రకటనలు ప్రజలను గందరగోళ పరుస్తాయని చెప్పారు.

బ్లాక్ మార్కెటీయర్లను, డైనమిట్ శేషుల్లో పట్టుబడిన వారిని, ఆర్.ఎస్.ఎస్. తదితరులను బేషరతుగావదిలివేసి నక్సలైట్ల పేరులో చేలాది మందిని జైళ్ళలో అలాగే వుంచడంచే జనతాపార్టీ స్వభావమేమిటో తెలుస్తుందన్నారు.

సభలో జిల్లా యువజన సమాఖ్య సహాయ కార్యదర్శి శ్రీ జి. మల్లేశ్, రైతు సంఘ నాయకులు శ్రీ జి. మొండయ్య, కార్మిక నాయకులు శ్రీ ఎస్. వి. వర్సింహారావు ప్రసంగించారు. సభకు శ్రీ పి. నర్సయ్య అధ్యక్షత వహించారు. సభానంతరం "కష్టజీవి" బుర్రకథ, బెల్లంపల్లి ప్రజానాట్య మండలివారిచే "సంజా" పాంఘిక నాటిక ప్రదర్శించారు.

విశాలాంధ్ర రజతోత్సవ ఆటల పోటీల ఫలితాలు

విజయవాడ జూన్ 26

విశాలాంధ్ర రజతోత్సవం సందర్భంగా యిటీవల ఆటలపోటీలు జరిగాయి. పోటీల ఫలితాలు యీ క్రింది విధంగా వున్నాయి

కబడ్డీ విన్నర్స్‌గా ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసుట్టు రన్నర్స్‌గా కృష్ణా డిస్ట్రిక్ట్ ఆర్.టి.సి జట్టు గెలవాలాయి.

స్పెషల్ పోలీసు జట్టు సభ్యులు ఎ. రంగస్వామి (కెప్టెన్) యస్. అప్పారావు, కె గాంధి యం. యస్. ఆర్. శ్రీధర్ నిహన్ వెంకటేశ్వరరావు, ఎ. వెంకటేశ్వరరావు యం స్వామి

ఆర్. టి. సి. జట్టు సభ్యులు: ఎ. రంగారావు యస్ ఆర్. రావు, కె. యస్ నారాయణ, ఎ. కృష్ణారావు పి పి. రంగారావు కె శ్రీరామమూర్తి, జి శేషయ్య.

వ్యాడ్మింటన్ విన్నర్స్‌గా పోలీస్టార్స్ [విజయవాడ], రన్నర్స్‌గా మరేష్ క్లబ్బు [విజయవాడ] విజయాన్ని సాధించాయి.

పోలీస్టార్స్ జట్టు: వి. వి. రామాంజనేయులు జి. జి. రామారావు డి యస్. యస్ రాజు, కె. రాంబాబు, యం. చిట్టిబాబు, వి వి. సుబ్బరాజు

మరేష్ క్లబ్బుజట్టు సభ్యులు: జి. జగన్నాథ కృష్ణమూర్తి, యం. పి. జాకబ్, పి. రామానందాచారి, ఎ. నిహన్. పున్నేశ్వరరావు పి. యస్. ప్రభాకర్, జి. రాంబాబు.

షటిల్ బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ విన్నర్సుగా రమణయ్య ప్రసాదరావులు రన్నర్స్‌గా క్యాంకుమార్, ఇరిపాన్ అహ్మద్‌లు, మహిళల డబుల్స్ విన్నర్స్‌గా స్వాతి, ప్రతిభలు రన్నర్స్‌గా ఇందిర, సంధ్యలు, షటిల్ జూనియర్ బాలికలవిన్నర్స్‌గా సంధ్య రన్నర్‌గా నమ్రతా బాబ్జిలు విజయాన్ని సాధించారు.

టెన్నిస్ కాయిట్ బాలికల డబుల్స్ విన్నర్స్‌గా మున్సిపల్ హైస్కూలుమాధవరం (జి.విశ్వం, యం. వెంకటరమణ) కె. శివ కుమారి రన్నర్స్‌గారిడ్డిన్స్‌మాంటిపోరిజట్టు (యువసోం. జి కుమారి, కె నాగభూషణమ్

భూసంస్కరణల అమలు తీవ్రతను గుర్తించని ఆర్థికమంత్రి ప్రసంగం

శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చలో పాల్గొంటూ కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూన్ 25

దేశంలోను, ఇతర రాష్ట్రాలలోను వస్తున్న పరిణామాలను గ్రహించి, రాష్ట్రంలో భూసంస్కరణల అమలుకు "సుమ్మర కార్యక్రమం" చేపట్టడం అత్యవసరంగా భావించాలని విన్న శాసనమండలిలో కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు డిమాండ్ చేశారు.

బడ్జెట్‌పై బుధవారం సాధారణ చర్చలో అయిన పాల్గొంటూ బడ్జెట్ ప్రసంగంలో భూసంస్కరణలు, బలహీన వర్గాలకు కార్యక్రమాలను గురించి పేర్కొనక పోవడంపై విశదంగా విమర్శించారు.

భూగరిష్ట పరిమితి చట్టం క్రింద 10 లక్షల ఎకరాలు మిగులు భూమి తేలినా ప్రభుత్వం చేతికి వచ్చింది, నందికొండ అత్యల్పం.

ఈ సంవత్సరాంతంలోగా అమలు జరపాలంటే వారం వారం వివేదికలు తెప్పించుకుని సుమ్మరపరకంగా చేపట్టాలని ఆయన కోరారు.

తాత్సారం పనికిరాదు

కేంద్రంలో ప్రభుత్వం మార్పుతో యీ రాష్ట్రంలో కూడా ప్రస్తుత ప్రభుత్వాన్ని ఎలా ఎంత త్వరగా కూల్చాలా అని రాష్ట్రంలో జనతా మిత్రులు ఎదురు చూస్తున్నారు వారి మాటల్ని గలిమాటలుగా కొట్టివేయకూడదు. గుజరాత్‌లో జనతా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన గరిష్ట పరిమితి చట్టాన్ని మార్చే ప్రయత్నాలు ప్రారంభించారు. ఇక్కడ జనతాపార్టీ శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఎకరా, రెండెకరాల చిన్న కమతాల వారి భూములను భూస్వాములకు అప్పగించి జయకు పోయి రిజర్వు తొక్కుకో మంటున్నారు. అందుచేత తాత్సారం చేయకుండా త్వరగా పేదవర్గాల ఆకాంక్షల మేరకు భూసంస్కరణలు అమలుజరిపాలని శ్రీ వై. వి. కృష్ణారావు హెచ్చరించారు.

జనతా ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా చేపడుతున్న చర్యలను ఆయనవిమర్శించారు. పంటబాన్‌లో బాదర్ ఇప్పటివరకు గోదుమకు రు 150 ధర వుండాలని వాదించి అధికారంలోకి రాగానే కేవలం రు. 5 మాత్రమే నామమాత్రపు హెచ్చింపు చేసి రు. 110 నిర్ణయించారని తెలిపారు.

రీడ్స్ బ్యాంకు వడ్డీరేట్లు పేదలకు నష్టదాయకమైన వన్నారు. పంటల భీమా పథకాన్ని, కూలీలు, రద్దు చేస్తున్నారని విమర్శించారు.

రహస్యనిక ఎదురులను మొత్తంగా తిరస్కరించడం తిరోగమన చర్య అని విమర్శించారు. వ్యవసాయ, పారిశ్రామికరంగాలలో అభివృద్ధి సమతూకంగా వుండాలన్నారు.

పట్టాలిచ్చినా ఇళ్ళ స్థలాలు లభించని వైనం

రాష్ట్రంలో ఇళ్ళస్థలాలకు పట్టాలిచ్చినా చాలామందికి స్థలాలులభించలేదన్నారు. దేవాదాయ ధర్మాదాయ భూములను గ్రామాలలో కొద్దిమందిస్వార్థపర శక్తులు ప్రయోజనాలకు దుర్వినియోగం కాకుండా పేద ప్రజలకు అమ్మి ఆ డబ్బును బ్యాంకులలో వుంచి దేవాలయాలను నిర్వహించాలని సూచించారు.

తెలంగాణాలోని కాలం చెల్లిన పటేల్, పటారీ, ఈరాం విధానాలు రద్దుచేయాలని, రక్షిత కౌలుదారులను స్వచ్ఛికెట్టాలో సంతృప్తి పెట్టడంగాక భూములు వారికి అప్పగించాలని కోరారు. గిరిజనులతోబాటుగా ఎజన్సీ ప్రాంతాలలో గిరిజనేతర పేదలకు, హరిజనులు తదితరులకు ప్రభుత్వ భూములు నుంచి భూపంపిణీ చేయాలని అయితే ఇందులో గిరిజన, గిరిజనేతర పేదల మధ్య స్పర్థలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

పోలీసుల ప్రవర్తన

పోలీసుల వ్యవహరణ, వారాస్వామ్య వ్యవస్థకు ఎంతమాత్రం అనుగుణంగా లేదని, పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ప్రవర్తించినసందర్భాలలో అతి తీవ్రమయిన కఠినశిక్షలు తీసుకొని శిక్షిస్తే తప్ప ఈ పరిస్థితి మారదని శ్రీ వై. వి. కృష్ణారావు స్పష్టపరిచారు అలాంటి ఘటనలకు బి.జి.డి ఐ.జి. వంటి వున్నతాధికారులపై ప్రధాన బాధ్యత పెట్టి వారిపై తర్వు తీసుకుంటే తప్పనియోజనం వుండదన్నారు.

1948 లోనే ఆనాడు కమ్యూనిస్టులపై తీవ్రదుర్మార్గ దర్యాలకు పాల్పడినప్పుడు, 1968లో నక్సలైట్లపై పోలీసు దౌర్జన్యాలు జరిగినప్పుడు అందరూ ముక్తకంఠంతో అరదించి వున్నట్లయితే ప్రభుత్వానికి కనువిప్పు కలిగి ఇంత దాడులాలు జరిగి వుండేవి కావుకదా! తరువాతనుజనతాపార్టీలో వున్నకొందరు ముఖ్యులు ఆనాడు నక్సలైట్లపై ఇంకా మెతక వైఖరి ప్రదర్శిస్తున్నందుకు ఎదురుత్వాన్ని విమర్శించిన సంగతి గుర్తు చేసుకోవాలని కోరుతున్నాను. ఆనాడు వీరాం రామదం దయ్యకు దారుణంగా చంపిన సమయం సభలో నేను ఒక్కడినే లేవనెత్తాను తప్ప ఇంకెవ్వరూ నాకు సహాయంగా ఒక్కమాట మాట్లాడలేదు అని శ్రీ వై. వి. కృష్ణారావు గుర్తు చేశారు.

సమతూక అభివృద్ధి చర్యల అవశ్యకత

రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతాల సమతూక అభివృద్ధికి తగు చర్యలు చేపట్టకపోతే తీగ సాధ్యపడని శక్తులు తలెత్తి విచ్ఛిన్నపోస్తే ప్రమాదం వుందని హెచ్చరించారు. వెనుకబడ్డ ప్రాంతాలకు బడ్జెట్‌లో 10 శాతం ప్రత్యేక కేటాయింపు చేయకపోయినట్లయితే అది దారి తీయవలసిన విషమయిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

హైదరాబాదు కేంద్ర విశ్వవిద్యాలయం నత్తనడకగా సాగుతున్నదని విమర్శించారు.

కృష్ణాజలాలను అటూయాయనీటికు, ఇటు మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్, అలంపూర్ ప్రాంతాలకు, తుంగభద్ర జలాలు సోమశిల ప్రాజెక్టులద్వారా అందించాలని కోరారు.

నదీజలాల సమన్వయ పథకం అమలు జరపాలని కోరారు.

ఈ రాజకీయ పరిణామాలపరిణామాలకు నిద్దాంతాలు గమనించక గాలి ఎటువీస్తే అటు ఎగిరిపోయే మన సభ్యత్వాన్ని ప్రదర్శించ వద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

గాలిమేడలు కట్టుకుంటున్న జనతా పార్టీ

జనతాపార్టీవారు రాష్ట్రంలో అధికారాన్ని గురించి గాలి మేడలు కట్టుకుంటున్నారని కాంగ్రెసు సభ్యులు శ్రీ దుంగరెడ్డి నేటి శాసన మండలిలో బడ్జెట్‌పై చర్చలో పాల్గొంటూ విమర్శించారు. రాష్ట్రశాసన సభలో జనతాపార్టీనాయకులుగావున్న వ్యక్తి అత్యవసర పరిస్థితి కాలంలో కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశంలో "ఎమర్జెన్సీలో తాను సమీకరించుకుని దృఢ నిర్ణయాలు తీసుకోవాలంటూ శ్రీమతి ఇందిరాగాంధీని గట్టిగా బలపరచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

అంతకుముందు, జనతాపక్షనాయకులు శ్రీ యస్. యస్. రాజు దర్పంలో పాల్గొంటూ అనీతి, అమానుషం, అరాజకం. అత్రతత్వపాతం అనే నాలుగు కాళ్ళపై "అవస్థ రాజ్యం" యీ రాష్ట్రంలో నుంచి విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవసాన కాలం రోజుల్లో వుందని, అయితే ఎన్ని రోజుల్లో అన్నది జనాన్నడుగు బయట పెట్టదల్చుకోలేదని అన్నారు ఉత్తరాదిన ఉత్తర గోగ్రహణం జరిగింది. ఆ పిలుగు దక్షిణాదికి కూడా విస్తరిస్తుందన్నారు.

శ్రీ మాడ్పు భాస్కృష్ణమ్మ మాట్లాడుతూ, తనను కార్పొరేషనుకు రెండుసార్లుకొంటే మీదికి తీసుకువెళ్ళారని తెలిపారు. అత్యాత్మ రెండు కుంటి కేసులు తనపై బనాయించగా వాటిని కోర్టు కొట్టివేసిందన్నారు. మీ చేతుల్లో బలం అధికారం, జైళ్ళు వున్నాయి. నక్సలైట్లు చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించారని అని పోలీసు, జైళ్ళలో పెట్టారని తప్పు అమానుషంగా కార్పొరేషన్ అన్యాయం. నక్సలైట్లు కార్పొ చంపుకున్నారని మీరు అదే చేస్తారా అని శ్రీ బాలకృష్ణమ్మ ప్రశ్నించారు.

వెస్టు బెంగాల్‌లో లాగా నక్సలైట్ లందరినీ విడుదల చేయాలని కోరారు.

చర్చలో యింకా కాంగ్రెసు సభ్యులు శ్రీయుతులు జి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణయాదవ్, యస్ వెంకటరెడ్డి శ్రీమతి రాజాబాయిదేవి, టీచర్ల ప్రతినిధి శ్రీ భుజంగరావు పాల్గొన్నారు.

అనంతరం, సభ వాయిదా పడింది, తిరిగి సోమవారం సాయంత్రం సమావేశమౌతుంది.

ఆర్. టి. సి. కార్మికుల సమస్యలపై ఒప్పందం

— రిలే నిరాహార దీక్షల విరమణ

హైదరాబాద్, జూన్ 25

ఆర్. టి. సి కార్మికుల కొరకు ప్రభుత్వానికి మేనేజ్‌మెంట్, యూనియన్ ప్రతినిధుల మధ్య ఒప్పందం కుదరడంతో గత 16 రోజులుగా సాగుతున్న నిరాహారదీక్షలను విరమించారు.

రూటెడ్ క్లర్కు ఉద్యోగాలు భర్తీ, క్లరికల్ సిబ్బంది పని నిబంధనలు, పైపైకి వెళ్ళే వారికి గవర్నర్లు. పేక్లర్కులకు ప్రమోషన్ అవకాశాలు, కాంట్రాక్టర్ కార్మికులను శాశ్వత ఉద్యోగాలలోకి తీసుకోవటం, మిగిలిపోయిన పనిపూర్తి పరిహారం తదితర సమస్యలపై ఎ.పి. యస్. ఆర్. టి. సి. మేనేజ్‌మెంట్, ఆర్. టి. సి ఎంప్లాయీస్ యూనియన్ల మధ్య అంగీకారం కుదిరింది.

ఒప్పందం అనంతరం కార్మికుల సమావేశంలో యూనియన్ అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ప్రసంగిస్తూ కార్మికులు కోర్కెలను పరిష్కారంలో ఉద్యోగులలో అశాంతిని తొలగించాలని అన్నారు.

కండక్టర్లకు ఉద్యోగ భద్రత ప్రమాదం కేసులలో డ్రైవర్లకు భద్రత, డైరెక్టు రిక్రూట్ మెంట్‌ను తగ్గించడం, ఐ టి ఐ. అభ్యర్థులకు మరిన్ని ప్రమోషన్ అవకాశాలు కలిపిన ప్రధాన కోర్కెలను యింకా పరిష్కరించవలసి వున్నదని ఆయనన్నారు. భవిష్యత్తు పోరాటాలకు కార్మికులు సిద్ధంగా వుండాలని పిలుపిచ్చారు. యూనియన్ అధ్యక్షులు శ్రీ పి యస్. అబ్రహం, బ్రాంచి కార్యదర్శి శ్రీ చిన్నపురెడ్డిలు కూడా ప్రసంగించారు.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణంపై కేంద్రం జాప్యం

శ్రీ రామచంద్రారెడ్డి విమర్శ

హైదరాబాదు, జూన్ 24

విశాఖ ఉక్కు, మంగళగిరి పైర్ ఫ్యాక్టరీలవల్ల కేంద్ర ప్రభుత్వం పాలు కూలత వ్యక్తంచేస్తూని, దాస్యం అడుపు తొండని రాష్ట్ర పరిశ్రమాభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి (కాం) శాసనసభలో విమర్శించారు.

బడ్జెటుపై సాధారణ చర్చలో ఆయన నిన్న పాల్గొన్నారు. ఈ రెండు కర్మాగారాల నిర్మాణానికి సర్వత్ర చర్యలు తీసుకునే విధంగా కేంద్రంపై జనతాపార్టీ తన పలుకుబడి వినియోగించాలని కోరారు.

కొద్దిపాటి విద్యుత్ కొరత మినహా రాష్ట్రంలో పారిశ్రామికీకరణకు అనుకూల వాతావరణం ఉందన్నారు.

గ్రామ పంచాయితీ ఎన్నికలను త్వరలో నిర్వహించాలని తెలిపారు.

నక్సలైట్లను కాల్చి చంపారన్న విషయంలో దర్యాప్తు కమిషన్ తీర్పుకు కట్టుబడి ఉంటాము అదేవిధంగా వారి దురాగతాలను కూడా ఖండించాలి అన్నారు. [వి.వి]

"ఆంధ్రప్రదేశ్" పత్రిక వివరాలు

హైదరాబాదు జూన్ 24

"ఆంధ్రప్రదేశ్" మాసపత్రిక శేషం ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాల ప్రచార పత్రిక అని ఆర్థిక సమాచార మంత్రి శ్రీ పి. రంగారెడ్డి శాసనసభలో చెప్పారు.

తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీషులలో ప్రచురించే ఈ పత్రికకు ప్రత్యేక సిబ్బంది లేదనీ, నాలుగు భాషా విభాగాలవారు తమ బాధ్యతలు కాక అదనంగా పత్రిక వనిచూస్తున్నారని శ్రీ ఎన్. వెంకటరత్నం ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

1976లో సర్క్యులేషన్ పెరిగి ఆయాభాషలలో ఆ స్థాయికి చేరుకుందని తెలిపారు: తెలుగు 2 75 620, ఇంగ్లీష్ 38 700 హిందీ 18000 ఉర్దూ 17,700.

నర్సాపురంలో 'బంగారం' గని

(విశాలాంధ్ర విలేకరి)

నర్సాపురం, జూన్ 25

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం పట్టణంలో "మోటీ" స్ట్రీట్‌లో పురాతన ముస్లిం వివాహ గృహాలు శిథిలం అయి దిబ్బలుగా ఏర్పడ్డాయి. ఇక్కడ కొద్దిలోతు తవ్వుతూ వుంటే 'బంగారం' లభ్యం అవుతున్నది.

పురాతన గృహాల పునాదులు ఇటుకలు తవ్వుతూవుంటే ఇనుక రేణువుల్లా వనువు వద్దనే మెరిసి కాంతులతో 'బంగారం' బయట పడుతున్నది.

ఈ సమాచారం ఈ చుట్టుపట్ల ప్రజలలో పెద్ద సంచలనాన్ని కలిగించింది,

ఈ విషయాన్ని ఆ స్థలయజమాని, కడు బిడారాలు, అయిన సయ్యద్ భాదర్ ఉన్నిసాబీబీ. కమ్యూనిస్టునాయకులు శ్రీ పిల్లి నెంజాలరావులు నర్సాపురం సబ్ కలెక్టర్ శ్రీ రమాకాంతరెడ్డికి తెలియచేయగా వారి ఉత్తర్వు ప్రకారం నర్సాపురం తహసీల్దారు శ్రీ మీరాపరీఫ్, డిప్యూటీ తహశీల్దారు, రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, పోలీసు మున సబులు హుటాహుటిన ఆ ప్రాంతానికివెళ్ళి కొన్ని మచ్చులు తీశారు ఎక్కడతీసిన "బంగారం" రేణువులు అపారంగా బయట పడ్డాయి. దానిపై అక్కడి తక్కడే తహశీల్దారు పట్టి తవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని కాపలాలు పెట్టారు.

ఈ భూములు గజం రు 10/- లు చొప్పున నేటి గత 100 సంవత్సరాల నాటి అవశేషాలలో నమోదు అయి వున్నట్టు తెలుస్తున్నది.

విధులు నాణాలు. బయటపడితే "ట్రెజరీ ట్రోవు" యాక్టు క్రింద తగుచర్య తీసుకొనవచ్చునని, యిది "గని" అవుట వలన భూసరిశోధకశాఖ, గనులశాఖ వారికి సంపుదకు పట్టి నమూనాలు సేకరించవలసిన్నదని రెవిన్యూ అధికారులు 'విశాలాంధ్ర' విలేకరికి వివరించారు.

చరిత్ర ప్రసిద్ధిగల ప్రాంతం

ఈ ప్రాంతం చాలా చారిత్రాత్మకమైనది. మొగలాయీలనాటి నుండి దిబ్బ వారి పాలన కాలం వరకు నర్సాపురం ఈ "మోటీ" స్ట్రీటులోని ముస్లింలు పెద్ద ఎత్తున సముద్రపు వ్యాపారాలు చేసిన గొప్ప వాడుకలో వున్నది. ఈ వీధిలో ఇరవయ్యు ప్రవేశించడానికి గత 100 సం॥ నాటి వరకు ఏ మార్గం వీలుచేదేకాదు. మొగలాయీలవై భవాలతో విలసిల్లిన ఆనాటి భవనాలు తరువాత శిథిలమై దిబ్బలుగా ఏర్పడ్డాయి. ఇటీవల కొందరు ఈ స్థలాలను కొని తిరిగి చిన్న చిన్న ఇళ్ళు కటుకొంటున్నారు.

ఈ దిబ్బలలో 10 సంవత్సరాల నాడు బిలువులోతు తవ్వగా ఒక కాగు (లంకెలబిందె) బయటపడిందని దాన్ని బయటకు తీయడానికి సాధ్యం కాకతిరిగి పూడ్చివేశారని ఇక్కడివారు చెబుతున్నారు.

పురాతత్వ పరిశోధకులుచే ఈ దిబ్బ యావత్తు తవ్వించి ఈ దిబ్బలలో దిక్కిష్టమైన అపురూపమైన వస్తువుల్ని వెలికి తీయాలని ఇక్కడివారు కోరుతున్నారు.

ఈ స్థలాలు యజమానులు శ్రీ ముదగళ్ళ జాతయ్య శ్రీ కుంచే దాస్, సయ్యద్ భాదర్ ఉన్నిసాబీబీ. షేక్ మూసా గారిదు.

రాజ్‌నారాయణ్ వ్యాఖ్యలపై లోక్‌సభలో రభస: కాంగ్రెసు, జనతా సభ్యుల తీవ్ర అభ్యంతరాలు

న్యూఢిల్లీ జూన్ 25

స్వామీ దీక్షేంద్ర బ్రహ్మచారికి సంబంధించిన యోగాశ్రమ సంస్థ నిర్వహణపై బిల్లు ఆమోదించే ముందు ఆరోగ్య మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ చేసిన వ్యాఖ్యలపై లోక్‌సభలో నేడు పెద్ద గందరగోళం జరిగింది.

బిల్లుపై చర్చలో రాజ్‌నారాయణ్ వ్యాఖ్యలకు కాంగ్రెసు సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు మంత్రివి అదుపులో పెట్టకపోతే వాకౌట్ చేస్తామన్నారు

మంత్రి ఇలా నోటికొచ్చిన వ్యాఖ్యానాలు చేయడం అనుమతించబోమని కాంగ్రెసు డిప్యూటి నాయకులు శ్రీ రామేశ్వరావు అన్నారు.

"మంత్రి చెప్పే మరొక వ్యాఖ్య కూడా నేనబోము. అయన ఇలాగే మాట్లాడితే ఇక వాకౌట్ చేస్తాం" అని శ్రీ ఎ. పి. సాథే [కాం] హెచ్చరించారు.

మంత్రి వ్యాఖ్యలను తాను పరిగణనలోనికి తీసుకోలేదని స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి అన్నారు కాంగ్రెసువారేకాక జనతా సభ్యులు కూడా అభ్యంతరం తెలిపిన ఆ వ్యాఖ్యలను రికార్డు నుండి తొలగిస్తామన్నారు.

సభ్యులు చర్చలో లేవనెత్తిన అంశాలకి తాను సమాధానం మాత్రమే ఇస్తున్నానని రాజ్‌నారాయణ్ వివరించుకోబోయారు సభ్యత పాటించడంలో తానెవ్వరికీ తీసిపోనని కూడా చెప్పారు. రికార్డులు నుండి పార్లమెంటరీయేతర పదాలు తొలగిస్తే తనకు అభ్యంతరం లేదని, అయితే అవి పార్లమెంటరీ పదాలైన పక్షంలో వాటి తొలగింపు సమస్య అవుతుందని వాదించారు.

తర్వాత వ్యాఖ్యలను స్పీకర్ తొలగించారు.

నిత్యావసర యోగాశ్రమం కేంద్ర పరిశోధకసంస్థ [యోగా]లను కొద్దికాలం పాటు ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు గతంలో జారీచేసిన ఆర్డినెన్సు స్థానే ఈ బిల్లు వస్తుంది.

ప్రభుత్వ నిర్ణయం రాజకీయ దురుద్దేశంతో కూడినదన్న ఆరోపణను శ్రీ రాజ్‌నారాయణ్ నిరాకరించారు బ్రహ్మచారిని అపకీర్తిపాలుజేసే ఉద్దేశం తమకు లేదన్నారు. అసంస్థకు శిష్యుల ప్రభుత్వ నిధుల వినియోగంపై దర్యాప్తు తర్వాతనే స్వాధీనానికి నిర్ణయించామని తెలిపారు.

పాక్‌కు ఆయుధాల విక్రయంపై భారత్ ఆందోళన

రాజ్యసభలో వాజ్‌పాయ్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 26

పాకిస్తాన్‌కు ఆయుధాల విక్రయంపట్ల ఆ దేశంతో సాధారణ సంబంధాల క్రమంగా తగ్గించడమయ్యే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేసామా భారత్ అమెరికా ప్రభుత్వస్పష్టికి తీసుకువెళ్ళిందని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పాయ్ మొన్నరాజ్యసభలో తెలిపారు.

శ్రీమతి యస్. యస. అలీ వారికర్ ప్రశ్నలకు సమాధానమిస్తూ, అమెరికా ప్రభుత్వం ఇటీవల పాకిస్తాన్‌కు రెండు యుద్ధ నౌకలను సరఫరా చేసిన విషయం ప్రభుత్వానికి తెలుసనని ఆయన పేర్కొన్నారు.

భారత ప్రభుత్వం పాక్‌తో సాధారణ సంబంధాలు నెలకొల్పుతుంది. ఈ ప్రాంతంలోని దేశాలమధ్య పరస్పర లాభదాయకమైన సహకారాన్ని పెంపొందించుకోవడానికి గల అవకాశాలను అన్వేషిస్తున్నదని ఆయన తెలిపారు.

శ్రీమతి గాంధీ చర్యల ఖండనకు లోక్‌సభలో తీర్మానం

న్యూఢిల్లీ, జూన్ 26

ఎమర్జెన్సీలో మాజీ ప్రధాని శ్రీమతి గాంధీ, ఆమె ముఠా కలిసి పత్రికాస్వాతంత్ర్య పద్ధతులను విచ్ఛిన్నం చేయడాన్ని ఖండించాలని లోక్‌సభలో ఒక అనధికార తీర్మానం కోరింది.

ఎమర్జెన్సీ ద్వితీయ వార్షిక దినాన ఈ తీర్మానం ప్రతిపాదించే బాధ్యత తనపై పడిందని శ్రీ హెచ్. వి. కామత్ [జనతా] నిన్న సభలో అన్నారు.

ఎమర్జెన్సీలో ఎన్నో బాధలుపడి మరణించిన వారికి ఈ తీర్మానం జోహార్లు తెలిపింది. ఎన్నికల్లో నియంతృత్వాన్ని నిరాకరించిన ప్రజలను అభినందించింది, చర్చ యింకా ముగియలేదు.

కల్తీ సారా త్రాగి ఐదుగురి మృతి

కడప, జూన్ 26

కల్తీ సారా త్రాగినందున ఐదుగురు వ్యక్తులు మరణించారని పోలీసు వర్గాలు తెలిపాయి.

ఇద్దరు స్త్రీవర్తతో సహా నలుగురు వ్యక్తులు ఆస్పత్రిలో మరణించారు. 5 వ వ్యక్తి రిక్షావారయినారు ఆస్పత్రి సమీపంలో మరణించారని చెప్పారు.

ఇంటర్ వరకు బాలికలకు ఉచిత విద్య

హైదరాబాద్, జూన్ 25

ఇంటర్ మీడియట్ స్థాయివరకు బాలికలకు ఉచిత విద్యా సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు తెలియజేశారు.

ఎత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పై విషయం తెలిపారు.

బాలికలకు పరీక్ష ఫీజులు చెల్లించవలసిందిగా మినహాయించే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

మహిళా విద్యామండలి అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరీబాయి కూడా పత్రికా సమావేశంలో పాల్గొన్నారు. పైవిషయాలు తీసుకున్నందుకు ముఖ్యమంత్రిని, విద్యామంత్రిని ఆమె అభినందించారు.

రాష్ట్రంలో బాలికలకు ప్రత్యేకంగా రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ మంత్రిని ఆమె కోరారు

మనిషి ఒకచోట మనసొకచోట

హైదరాబాదు జూన్ 25

"కాంగ్రెసు సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య "మనసొకచోట, మనిషి ఒకచోట వున్నారు. రెంటినీకలిపి ఒకచోట వుండడం మందిపని నా విజ్ఞప్తి" అని నిన్న శాసనమండలిలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది.

శ్రీ కృష్ణారావు ప్రసంగిస్తూ జనతా పార్టీపై విమర్శ చేస్తూండగా, జనతా సభ్యులు శ్రీ సూర్యప్రకాశరెడ్డి, శ్రీ యస్. యస్. రాజు ఎదే ఎదే అడ్డు తగులుతూ వుండడంతో చైర్మన్ శ్రీ నివర్తి కలుగచేసుకుని, అలా అడ్డుతగలడానికి అవకాశమిలదనని గట్టిగా హెచ్చరించడంతో వారు మానివేశారు.

శ్రీ కృష్ణారావు తమ ప్రసంగంలో వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధి తదితర అంశాలు ప్రస్తావిస్తుండగా శ్రీ ప్రగడ కోటయ్య రెండు మూడు సార్లు అడ్డు తగిలి వ్యాఖ్యానం చేయడంప్రారంభించారు. అప్పుడు శ్రీ కృష్ణారావు పైన తెలిపిన విధంగావిసుర్లు విసిరారు చైర్మన్ శ్రీనివర్తి కలుగచేసుకొని తన హెచ్చరిక జనతా సభ్యులకేకాక, కాంగ్రెసు బెంచీలకు వారికి కూడా వర్తిస్తుందని చెప్పిన తరువాతే కోటయ్య అడ్డుతగలడం మానివేశారు.

వినిమయదారుల రక్షణ మండలి

న్యూఢిల్లీ, జూన్ 25

నిత్యావసర వస్తువుల నిల్వలు, సరఫరాలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వానికి సలహా యిచ్చేందుకు జాతీయ వినిమయ దారుల రక్షణ మండలిని త్వరలో ఏర్పాటు చేస్తారు.

ఈ విషయాన్ని 1976 77 సంవత్సరానికి సంబంధించి సివిల్ సప్లయిస్ మంత్రిత్వశాఖ వార్షిక నివేదికలో తెలుపు చేశారు. సమావేశం వంపిణీ కొరకు యీ మండలి ప్రయత్నిస్తుంది. ప్రజలు పెద్ద యెత్తున వినియోగించే వస్తువులు న్యాయమైన ధరలకు లభించేటట్లు చూడటంతోపాటు అవసరికర వాణిజ్య పద్ధతులను యీ మండలి నిరోధిస్తుంది.

ఈ మండలి స్వభావం, పరిమితి, బాధ్యతలను నిర్ణయించటం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో వున్నది, ప్రభుత్వ ద్రవ్యోల్బణ నిరోధక విధానంలో ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను పటిష్టపరంగా చేయటం ముఖ్యమైన అంశమని నివేదికలో పేర్కొన్నారు.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మూసివేతపై రాజ్యసభలో ఆందోళన

న్యూఢిల్లీ జూన్ 25

ఢిల్లీనుండి వెలువడుతున్న "ఇండియన్ ఎక్స్ ప్రెస్" "ఫైనాన్షియల్ ఎక్స్ ప్రెస్" లను మూసివేస్తూ యాజమాన్యం ప్రకటించడంపట్ల మిన్న రాజ్యసభలో అనేకమంది సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. ఆ లాకౌట్లను ఎత్తివేయవలసిందిగా వారు డిమాండ్ చేశారు

టీకా అవర్ సమయంలో కాంగ్రెసు సభ్యులు శ్రీ ఎన్ రెడ్డయ్య గౌడ్ ఈ విషయాన్ని లేవనెత్తుతూ మూసివేయడమనేది అక్రమమైనదే కాకుండా ఏ తికా రంగానికి మొత్తంగా పెనాల్టీ లాంటిదని పేర్కొన్నారు ఈ విషయంలో ప్రభుత్వ అనుమతి లేకుండా పారిశ్రామిక వివాదాల చట్టాన్ని ఉల్లంఘించిందనేవని తెలిపారు.

లోక్‌సభకు ఎన్నికలు జరిగిన మూడు మాసాల్లోపుగా ఈ విధంగా మూసివేసిన పేర్లన్నుపన్తూ వెంటనే లాకౌట్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ నుండి వచ్చే పత్రికను తిరిగి ప్రారంభించినదే పబ్లిషర్ పబ్లికేషన్‌ను తీసుకు వచ్చేందుకు ఎక్స్‌ప్రెస్ యాజమాన్యాన్ని అనుమతించిందా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఢిల్లీ నుండి పేపర్ సంస్థలో పనిచేస్తున్న వెయ్యిమంది ప్రాణాలతో చెలగాటమాడేందుకు శ్రీ గోయంకాకు ఎటువంటి హక్కు లేదని శ్రీ వర్మ అన్నారు. గోయంకా నడుపుకున్న పేపర్లన్నింటిలో పన్నుల్ని లాభాన్ని సమగ్ర దర్యాప్తుకు ఆయన డిమాండ్ చేశారు.

బెంగుళూరు ఉద్యోగుల విజ్ఞప్తి

ఢిల్లీ నుండి వెలువడే ఇండియన్ ఎక్స్‌ప్రెసను మూసివేయకుండా చూడాలని బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ ఎడిషన్ ఉద్యోగులు కేంద్రాన్ని అభ్యర్థించారు

కర్నాటక పరిశ్రమల కార్మికసంఘాల యూనియన్ బెంగుళూరు వార్తాపత్రికా ఉద్యోగుల సమన్వయ కమిటీ సమావేశం పై మేరకు తీర్మానాన్ని ఆమోదించింది.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ ఎడిషన్‌ను మూసివేయడానికి మేనేజ్‌మెంటు తీసుకున్న నిర్ణయాన్ని బెంగుళూరు కార్మికసంఘాల యూనియన్ తీవ్రంగా ఖండించింది. ఈ విషయమై మేనేజ్‌మెంటుపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ఎక్సైజ్ సుంకం రద్దుకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 26

విద్యుత్ పరికరాలు, గృహ వస్తువులు, రేడియో, ట్రాన్సిస్టర్లు, విడిభాగాలపై విధించిన సుంకాన్ని ఎక్సైజ్ సుంకాన్ని వుపసంహరించాలని లఘు పరిశ్రమలసంఘం అఖిల భారత ఫెడరేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ నరేంద్ర కాంతి వత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఏ పనులులేని సాధారణ పౌరుడు పిటీ ఉత్పత్తిలో భాగస్వాయిగా వున్నాడు. పన్నుల భారంవల్ల లఘు పారిశ్రామిక రంగంలోని ఈ పరిశ్రమలు మూసివేతకు దారితీస్తుంది. పరిశ్రమ ఎక్కువ సంఖ్యలో విడుదోగానికి గురికావల్సివస్తుంది. ఈ ప్రతిపాదనలు అమలు జరిపినట్లయితే చిన్న పరిశ్రమల అభివృద్ధిపై అత్యహత్యాసదృశ్యమైన వైఖరిని అనుసరించినట్టే అవుతుందన్నారు.

పరోక్షంగా ఈ రంగంలో పనిచేస్తున్న గృహిణులు తదితరులేగాకుండా ప్రత్యక్షంగా పని చేసే లక్షలమంది నిరుద్యోగాన్ని ఎదుర్కొనవలసి వస్తుందని ఆయన చెప్పారు.

ప్రత్యక్ష చర్యకు పాలకొండ సమితి టీచర్ల నిర్ణయం

పాలకొండ, జూన్ 26

సమ్మెల పరిష్కార

రాష్ట్రపతిగా స్వంత అభ్యర్థి ఎన్నికకు జనతాపార్టీకి తగినబలంలేని స్థితి

మార్క్సిస్టుపార్టీ, అకాలీదళ్‌ల తోడ్పాటు అనివార్యం?

న్యూఢిల్లీ, జూన్ 25

లోకసభ ఎన్నికలలో మెజారిటీ ఇవ్వనప్పటికి జనతాపార్టీ తన స్వంత బలంపై రాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిని గెలిపించుకోలేని పరిస్థితి ఏర్పడింది.

జనతాపార్టీ తమ అభ్యర్థిని గెలిపించుకోవాలంటే అకాలీదళ్, మార్క్సిస్టుపార్టీల తోడ్పాటు పొందక తప్పదని విజేత పార్టీల జాబితాలో అందనాలు తెలియ చేస్తున్నాయి.

పది లోకసభల ఎన్నికల అనంతరం జనతాపార్టీకి ప్రస్తుతం 498 522 విలువ చేసే ఓటింగ్ బలం ఉంటుంది, అయితే స్వంత బలంపై అభ్యర్థిని ఎంపిక చేసుకోవాలంటే 543.486 విలువచేసే ఓట్లు కావాలసివుంటుంది.

మార్క్సిస్టు పార్టీ, అకాలీదళ్‌లు బలపరిచినట్లయితే అన్నా డి. యం. కె. తోడ్పాటు జనతాపార్టీకి అవసరం వుండదు.

మరో 78 మంది పార్లమెంటు సభ్యులు తమ అభ్యర్థిని బలపరిస్తే యీ తోడు జనతాపార్టీ పొందుకోగలదు. అయితే జనతాపార్టీ పెంచ గట్టిగా నిలబడే మిత్రులైన మార్క్సిస్టు పార్టీ, అకాలీదళ్‌లకు 33 పార్లమెంటు సభ్యులు మాత్రమే వున్నారు. అన్నా డి. యం. కె.కుచెందిన 19 మంది యం పి. లు కలసిన తోడు భర్తీకాగలదు.

అయితే మార్క్సిస్టుపార్టీ తమ మొత్తం మీద 52.125 ఓట్లు యివ్వగలదు ఒక్క బెంగాల్‌లో నేపార్టీ లోకసభ్యులు 26,878 విలువచేసే ఓట్లు యివ్వగలదు.

అయితే పంజాబ్‌లో అకాలీదళ్ లోకసభ సభ్యుల తోడ్పాటుకూడా వున్నట్లయితే రాష్ట్రపతి పదవికి జనతా అభ్యర్థి గెలుపొందుతారు. అకాలీదళ్ యం. పి. లు యం. యల్. ఎ. లతో 12,344 విలువచేసే ఓట్లున్నాయి.

కాంగ్రెస్ బలం

ఎన్నికల అనంతరం కాంగ్రెసు పార్టీ బలం లోకసభలోనూ, పార్లమెంట్ సభ్యులను కలుపుకుంటే 548,300 ల నుండి 407,218 కి తగ్గింది.

కమ్యూనిస్టు పార్టీ ఓటింగ్ బలం 26 410. ఎ. డి. యం. కె. బలం 36 218 వున్నది, ఈ బలా బలాల అంచనాలు వచ్చేవారం కాశ్మీర్‌లో ఎన్నికయ్యే యం. యల్. ఎ. ల బలం చేరేదేమ.

రాష్ట్రపతి ఎన్నికకు అధికార్ల నియామకం

రాష్ట్రపతి పదవికి ఎన్నికలకు లోకసభ సెక్రటరీ శ్రీ అవతార్‌సింగ్‌ను రిటర్నింగ్ ఆఫీసర్‌గా నేడు నియమించబడంతోరాష్ట్రపతి ఎన్నికల కార్యక్రమం ప్రారంభమైంది.

లోకసభ సెక్రటేరియట్‌లో చీఫ్ లెజిస్లేటివ్ ఆఫీసర్ శ్రీ జె. ఆర్. కపూర్‌ను, ప్రతి రాష్ట్రంలోని శాసనసభల కార్యదర్శులను అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించారు.

రాష్ట్రపతి ఎన్నికల కార్యక్రమాన్ని వచ్చేవారం ప్రకటిస్తారు.

రాజ్యసభలో ఖాళీల భర్తీ

రాష్ట్రపతి ఎన్నికలకు ముందే రాజ్యసభలో వున్న 13 ఖాళీలను భర్తీ చేశారు.

ఈ ఖాళీ భర్తీ కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ నేడు ప్రకటించింది.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా, కేరళ, పశ్చిమబెంగాల్‌ల నుండి ఒక్కొక్క స్థానాన్ని, కర్నాటక నుండి మూడు స్థానాలను, ఉత్తరప్రదేశ్ నుండి ఐదు స్థానాలను భర్తీ చేయవలసి వున్నది.

ఈ ఎన్నికల జులై 16 వ తేదీన జరుగుతాయి. జులై 6 వ తేదీలోగా నామినేషన్లు చేయాలి.

జనతాపార్టీలో కాంగ్రెసు అసమ్మతి వర్గీయులకు స్థానం

మహారాష్ట్ర పార్టీ నిర్ణయం

బొంబాయి, జూన్ 25

కాంగ్రెస్ అసమ్మతివర్గీయులను పార్టీలో చేర్చుకోవాలని మహారాష్ట్ర జనతాపార్టీ కార్యవర్గం నేడు నిర్ణయించింది.

రాజకీయ పరిస్థితిని సమీక్షించే నిమిత్తం ఇక్కడ పార్టీ కార్యవర్గం సమావేశమైంది.

నేటి తర్వాలు ముగిసిన అనంతరం రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ వసంతలాల్ సురీనా పత్రికల వారితో మాట్లాడుతూ, అసమ్మతి వర్గీయులలో ఒకరుగా పేర్కొనబడుతున్న మహారాష్ట్ర కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ పి. కె. సావంత్‌తో తాను నిన్నటి రోజులు జరిపానని పేర్కొన్నారు

నగరానికి సంబంధించి ఒక ప్రత్యేక యూనిట్ వుండాలని పట్టుడే చేసేందుకై ఒక ప్రస్తావ ఏర్పాటుచేయడంలో కొందరు మాజీకాంగ్రెస్ [సిండికేట్] సభ్యులు తర్కవట్ల కార్యవర్గం అసమ్మతి తెలిపినట్లు అయన అన్నారు. ఏ పైనా సమస్యలు, యిబ్బందులు వున్నట్టయితే వాటిని పార్టీ సమావేశాల్లో పెట్టి సామరస్యంగా పరిష్కరించుకోవడానికి వీలుందని అయన తెలిపారు.

సమావేశాన్ని శ్రీ మధులిమాయే ప్రారంభిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకించి సమాజంలోని దళిత యితర పీడిత వర్గాలలో పార్టీని సుదృఢపరిచే విధంగా రాష్ట్ర పార్టీ ప్రధానమయిన లక్ష్యంగా వుండాలని అన్నారు.

జమ్మూలో జనతా తిరుగుబాటుదార్ల పోటీ కొనసాగింపు

జమ్మూ, జూన్ 25

జమ్మూ ప్రాంతంలోని 14 శాసనసభ నియోజకవర్గాలలో పోటీచేస్తున్న తిరుగుబాటు అభ్యర్థుల ఉపసంహరణకు జనతాపార్టీ నాయకత్వం అఖరి నిముషంలో చేసిన రాజీ ప్రయత్నాలు విఫలమయ్యాయి.

తిరుగుబాటు నాయకులు శ్రీ దియాసింగ్, శ్రీ ఓంకార్ వేధీలతో చర్చలు జరిపేందుకు ఢిల్లీనుండి యిక్కడికు వచ్చిన విదేశాంతి మంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయిని తిరుగుబాటుదార్లు ఎవరూ కలుసుకోలేదు.

జమ్మూ ప్రాంతంలోని మొత్తం ఆరు జిల్లాలలో గల 14 నియోజక వర్గాలలో అధికార అభ్యర్థులను వ్యతిరేకించేందుకు తిరుగుబాటు దారులు జనతా ఫ్రంట్ అనే పోటీ సంస్థను కూడా ఏర్పాటు చేశారు.

వ్యతిరేక ప్రదర్శన

ఈలోగా జమ్మూ రైల్వేస్టేషన్‌కు యీ రోజు ఉదయం వచ్చిన శ్రీ వాజ్‌పాయి పంకట పరిస్థితిని ఎదుర్కొన వలసి వచ్చింది.

పార్టీ సెలెక్షన్ కమిటీలోని కొంతమంది నాయకులకు వ్యతిరేకంగా నినాదాలిస్తూ కార్యకర్తలు శ్రీ వాజ్ పాయ్ వచ్చిన సమయాన ప్రదర్శన చేశారు.

వారిని నిర్దేశించుకు ప్రయత్నించిన శ్రీ వాజ్‌పాయిని కార్యకర్తలు చుట్టు ముట్టారు. దానితో వారిని నిర్దేశ ప్రయత్నాలను శ్రీ వాజ్‌పాయ్ విరమించుకోవలసి వచ్చింది.

ఒక రిక్షాలో మినహా తిరుగుబాటుదార్లందరు వివిధ ప్రాంతాలలో వున్నందున వారిని కలుసుకోవటం కష్టమైందని జనతా పార్టీ వర్గాలు తెలిపాయి.

ఈరోజు ఉదయం జమ్మూ వచ్చిన ప్రధాన అభ్యర్థులు శ్రీ దియాసింగ్ సాయంత్రం తమ నియోజక వర్గానికి వెళ్ళి పోయారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఓంకార్ నేధ్ ఆచూకీ లేకుండా తిరుగుతున్నారు.

పశ్చిమ బెంగాల్ మంత్రివర్గ సభ్యుల సంఖ్య 22 కు చేరిక

కలకత్తా, జూన్ 25

పశ్చిమ బెంగాల్‌లో మంత్రివర్గ విస్తరణ శ్రీ బినయ్ చౌధరి నేడు ప్రమాణ స్వీకారం చేయడంతో రాష్ట్ర మంత్రివర్గ బలం 22 కు పెరిగింది.

గవర్నర్ శ్రీ ఎ. యల్. దయాన్ యీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు.

ఉత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు ఆయన మంత్రివర్గ సహచరులు హాజరయ్యారు.

ఆయుర్వేదంపై అల్లోపతి పైచేయి కాకుండా చూడాలి

ప్రధాని మొరార్జీ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 25

ఆయుర్వేద వైద్య పద్ధతిపై అల్లోపతి పైచేయి కాకుండా ఆ వైద్య పద్ధతిలో లోక్యం చేసుకోకుండా చూడాలని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి నేడు ఆరోగ్యమంత్రిత్వ శాఖను కోరారు.

ఆయుర్వేద, హోమియోపతి ప్రాక్టీషనర్ల అఖిలభారత మహాసభను ఆయన ప్రారంభిస్తూ దేశవాళీ వైద్య పద్ధతికి, అల్లోపతికి ప్రత్యేక గుర్తింపు, పాఠ్యపుస్తకాలపై సంబంధించిన సలహాలు లాంటివి వుండాలని ఆయన అన్నారు.

ఇంజెక్షన్ల పద్ధతిలాంటివి అనుసరించడం ద్వారా ఆధునిక వైద్యాన్ని ఆయుర్వేద పద్ధతితో కలపకూడదని ఆయన విమర్శించారు.

అల్లోపతి, ఆయుర్వేదం రెండూ పూర్తిగా భిన్నమైన పద్ధతులని అన్నారు.

ఆయుర్వేదం చాలా పురాతన శాస్త్రమని, దానిని ఎవరూ నాశనం చేయలేరని అన్నారు.

విజయవాడలో ఉపాధ్యాయేతర్ల నిరాహార దీక్షలు

విజయవాడ, జూన్ 25

విజయవాడలో ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయేతర సిబ్బంది నేడు రెండవరోజున ఉధృతంగా రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు.

పట్టణ జనతా పార్టీ కన్వీనరు శ్రీ చింతిబుల్లి అప్పయ్య, జాయింట్ కన్వీనరు శ్రీ వై. వి. హనుమంతరావు ఇతర జనతా నాయకులు రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని సందర్శించి ఈ కార్యక్రమం ఉద్యమరూపం కావాలని, సిబ్బందికి సమ్మె న్యాయసమ్మతమైనదని వారి సమస్యలు పరిష్కరించే వరకూ పోరాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమ్మె వల్ల స్కూళ్ళలో చేర్పుకొనుట, పర్టిఫికెట్లు తీసుకొనుట తదితర పనులకు అంతరాయం కలిగినట్లు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ఎలిమెంటరీ టీచర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి

తమ న్యాయమయిన కోర్కెల సాధనకు రాష్ట్రంలోగల ఎయిడెడ్ సంస్థలలో నిర్వహించబడుతున్న విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయేతరసిబ్బంది సమ్మెకు జరపనున్నారు, రాష్ట్ర ఎలిమెంటరీ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ వి. జీవన్, శ్రీ యస్. నాగిరెడ్డి ఒక ప్రకటన చేశారు.

చాలా కాలంగా ఎయిడెడ్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం ప్రదర్శిస్తున్న ఉదాసీన వైఖరి పరిణామం, వారు అనిశ్చిత సమస్యల పరిష్కారానికి. గత్యంతరం లేక సమ్మెకు పూనుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు.

ఈ సమ్మెవలన, విద్యా సంవత్సర ప్రారంభంలో పాఠశాలల్లో ఉపాధ్యాయులు అవాంతరాలు కలిగే ప్రమాదంకూడా వాటిల్లిందన్నారు.

కేరళలో కైంబ్రాంచి పోలీసుల పునర్వ్యవస్థీకరణ

కోజికోడ్, జూన్ 25

కేరళ పోలీసుల కైంబ్రాంచి సంస్థ పునర్వ్యవస్థీకరించటం జరిగిందని అధికార ప్రకటనలో తెలియచేశారు.

రాష్ట్రంలో జరిగిన తీవ్రమయిన నేరాలన్నింటిపై పరామర్శను కైంబ్రాంచి చేస్తే ప్రస్తుత పద్ధతికి స్వస్తి చెప్పారు. ఇకనుండి అన్ని తీవ్రమయిన నేరాలను స్థానిక పోలీసులే చూస్తారు. సంక్లిష్టమైన కేసులను సంబంధించి ప్రత్యేకించి ప్రభుత్వం లేక బి జి పి అనుమతించిన కేసులను మాత్రమే కైంబ్రాంచి దర్యాప్తు చేస్తుంది.

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (కైంబ్రాంచి) అనే ఉద్యోగం పేరును డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (కైంబ్రాంచి ఇన్‌వెస్టిగేషన్)గా మార్చారు.

బెయిల్‌పై ముగ్గురు పోలీసు అధికార్ల విడుదల

రాజన్ హత్య కేసులో నిందితులైన ముగ్గురు పోలీసు అధికార్లను కేరళహైకోర్టు ఉత్తర్వుల ప్రకారం బెయిల్‌పై యీ రోజు కోజికోడ్‌జిల్లా జైలునుండి విడుదల చేశారు.

విడుదలైన వారిలో సస్పెన్షన్‌లోవున్న డి. జి జి శ్రీ టి. వి. సుధాకరన్, యస్. పి. కె. అక్బున్న, రిటైర్డు యస్.పి. [కైంబ్రాంచి] శ్రీ మురళీకృష్ణదాస్ వున్నారు.

విడుదలకు ముందు యీ పోలీసు అధికారులు జిల్లా మేజిస్ట్రేట్‌కు సంతృప్తి కరంగా బాండ్ పత్రాన్ని సమర్పించారు.

మరో నలుగురు పోలీసు అధికార్ల బెయిల్‌పై విచారణ వాయిదా

యూ కే సుకుమారన్ నిందితులైన మరో నలుగురు పోలీసు అధికారుల బెయిల్ దరఖాస్తుపై ఉత్తర్వులను కోజికోడ్ జిల్లా న్యాయమూర్తి సోమవారానికి వాయిదా వేశారు.

కోర్టుముందు ప్రాసిక్యూటర్ డిఫెన్స్ తరఫున వాదనలయిరోజులుపూర్తిఅయ్యాయి. తేరుగా డాక్టర్ జి. బాలు చేయగల మందు విరోధి జ్ఞానరికి బెయిల్ మంజూరు చేసేందుకు కోర్టు సానుకూలంగా విషయం పాలకులకు విదితమే.

బెయిల్ కొరకు దరఖాస్తు చేసిన వారిలో పుకోకవన్ నారాయణన్ (సస్పెండెడ్ యస్. ఐ ఒకటవ ముద్దాయి) శ్రీ జయరాజు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ టి. ఓ. కుట్టిరామన్ నంబియార్ (ఆరవముద్దాయి) మాజీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యన్. టి మనోహరన్ (ఏడవ ముద్దాయి) అన్నారు.

7 వ తరగతి పరీక్షా ఫలితాలు

హైదరాబాదు జూన్ 25

రాష్ట్రంలో ఏకకాలంలో 7 వ తరగతి కామన్ పరీక్షకు పంపించిన మార్కులను కలిపి మెరిట్ రేషన్ పద్ధతిలో ప్రకటించే ఫలితాలను రెండు రోజులలో ప్రకటించడం జరుగుతుందని విద్యామంత్రి శ్రీ మందడి వెంకట్ కృష్ణారావు నేడిక్కడ పత్రికా గోష్ఠిలో తెలిపారు.

అర్. టి. సి. కి నష్టం తగ్గుదల

మంత్రి శ్రీ హనుమయ్య వెల్లడి

కర్నూలు, జూన్ 26

గత ఆర్థిక సంవత్సరంలో ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. కి రు. 1½ కోట్లు మాత్రమే నష్టం వచ్చిందని, కాగా అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో రు. 2 కోట్లు నష్టం వచ్చిందని రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య మొన్న యిక్కడ వెల్లడించారు.

ఆయన పత్రికాఆఫీసులో జరిపిన ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతూ, సమర్థవంతమైన పర్యవేక్షణవల్ల, వృథాగా అయ్యే వ్యయాన్ని నివారించడం వల్ల ఈ నష్టం తగ్గిందని అన్నారు.

నూతన ఆర్. టి సి, బస్సు సముదాయం ఏర్పాటుకు ప్రతిపాదించబడిన స్థలాన్ని సర్వేక్షించే నిమిత్తం మంత్రి శ్రీ హనుమయ్య ఆర్. టి సి చైర్మన్ శ్రీ నరసింగ్‌రావు నిన్న యిక్కడకు వచ్చారు.

ప్రస్తుతం యిక్కడవున్న డిపోమరియు జిల్లాలో సర్వీసుల నిర్వహణకు వినియోగించుకోవడం జరుగుతుందని కాగా ప్రతిపాదించబడిన నూతన బస్సు సముదాయం నుండి సుదూర బస్సు సర్వీసులు, రాత్రి ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నిర్వహించడం జరుగుతుందని శ్రీ హనుమయ్య అన్నారు.

నూతన బస్సు సముదాయ నిర్మాణానికి రు. 50 లక్షలకు పైగా ఖర్చవుతుందని అంచనా వేయబడిందని, వచ్చే ఆర్థికసంవత్సరానికి పని ప్రారంభ మౌతుందని శ్రీ నరసింగరావు తెలిపారు.

50 శాతం ఖరీఫ్ రుణాల పంపిణీ

వ్యవసాయ శాఖచే

కర్నూలు, జూన్ 26

వ్యవసాయశాఖ, బిరిడ్ బ్యాంకుల సంబంధించి కేటాయించిన విధుల్లో యిప్పటికే 50 శాతం పంపిణీ చేసింది. మిగిలిన 50 శాతాన్ని త్వరలో విడుదల చేస్తారు.

వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ బి. ఎ. రామరాజు మొన్న యిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ పై విషయం తెలిపారు.

ఆలూరు తాలూకాలో ఉంగరభద్ర ప్రాజెక్టు హైలెవల్ కెనాల్ క్రింద ముమ్మర వ్యవసాయం విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌పార్లమెంటరీ పార్టీ సభ్యత్వ రుసుం పెంపు

న్యూఢిల్లీ, జూన్ 25

పార్లమెంటరీ పార్టీలో చేరేందుకు కాంగ్రెసు పార్టీలో సభ్యులకు సభ్యత్వాన్ని రు. 300 నుండి రు 600 కు పెంచారు.

లోకసభలోను, రాజ్యసభలోను వేరు వేరుగా కాంగ్రెసు లీడర్ విడివిడిగా నియమించాలని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ గత రాత్రి యిక్కడ జరిగిన సమావేశంలో నిర్ణయించింది.

ఇందులు డిప్యూటీ లీడర్ విడిగా కూడా వుంటారు. ఇంతవరకు లీడర్ విడిగా ఒకరే వున్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీలోని 15 మందిని ఎ ఐ సి సి కి తీసుకునే కూడా వుంటుంది. వచ్చే వారంలో 14 మంది ఎన్నిక జరుగుతుందని పార్లమెంటరీపార్టీ ప్రతినిధి తెలిపారు.

భీమా పథకం క్రింద ఉద్యోగుల వాటాల చెల్లింపుకు బిల్లు

లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 23

కేంద్రప్రభుత్వ ఉద్యోగులు సవరించిన భీమా పథకం క్రింద వాటాలు చెల్లించేందుకు వీలుగా లోకసభ నేడు ఒక బిల్లును ఆమోదించింది.

వేతనాల చెల్లింపు (సవరణ) బిల్లును కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రవీంద్రవర్మ సభలో ప్రవేశ పెట్టినప్పుడు సభలో అన్ని పక్షాలు తోడ్పాటును ప్రకటించాయి.

1936 వేతనాల చెల్లింపుచట్టంలో పేర్కొంటే ఉద్యోగుల వేతనాల నుండి ఈ పథకానికి వాటాలను మినహాయించడానికి ఈ బిల్లు అవకాశం కల్పిస్తుంది.

ఉద్యోగుల ప్రతినిధులతో చర్చించిన మీదట ఈ పథకం రూపొందించబడిందని కే వి వి ఈ సంవత్సరం జూలై నుండి ప్రవేశపెట్టడం జరుగుతుందని కార్మికమంత్రి తెలియజేశారు.

బిల్లుపై జరిగిన చర్చలో సభ్యులు పాల్గొంటూ ఈ బిల్లుకు హర్షం ప్రకటిస్తూ కార్మికులను, కార్మిక నాయకులను అందోళన పరచుతున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. వివిధ కార్మిక చట్టాల్లో వున్న లోపాలను వాటి ప్రస్తావించి, శాసన పరమైన సమస్యలు తప్పకుండా తీసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు.

రిట్రెంచ్ చేసిన ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాల కల్పన

శ్రీ జ్యోతిబాసు ప్రకటన

కలకత్తా, జూన్ 25

బ్యాంకాంగ్‌లోని 311 నిలిపివేసి క్రింద రిట్రెంచ్ చేయబడిన ఉద్యోగులందరిని తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకోవడం జరుగుతుందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీజ్యోతిబాసు చెప్పారు. వీరందరినీ తొలగించిన తేదీ నుండి నిలిపి వున్నట్లు పరిగణించడం జరుగుతుందని చెప్పారు.

కార్మికశాఖ నిర్ణయాన్ని తెలియజేస్తూ 29 మంది ప్రతుత్వ ఉద్యోగులను రిట్రెంచ్ చెయ్యడం జరిగిందన్నారు. పోలీసు విచారణపై ఉద్యోగాలు కోల్పోయిన, ప్రమోషన్లు తదితర విషయాలపై సానుభూతితో పరిశీలించడం జరుగుతుందన్నారు. తీవ్ర నేరం విధించిన వారి కేసులను తిరిగి పరిశీలించడం జరుగుతుందన్నారు.

ప్రప్రథమ ఓపెన్ ఎయిర్ థియేటరు

మద్రాసు, జూన్ 24

ఇక్కడికి 22 కి.మీ మీటర్ల దూరంలో గల చెంగల్‌పట్టుజిల్లా పోరూరు మండలం గ్రామంలో నిర్మిస్తున్న ఓపెన్ ఎయిర్ సినిమాథియేటర్‌ను జూలై చివరలో ప్రారంభోత్సవం జరగనున్నది. వాణిజ్య ప్రాతిపదికగా దేశంలో ఇటువంటి థియేటర్‌ను నిర్మించడం ఇదే ప్రథమం.

ఈ థియేటర్‌ను నిర్మిస్తున్న శశిన చిత్ర నిర్మాత, దర్శకుడు శ్రీ యస్. కృష్ణస్వామి నిన్న విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన భూమిలో థియేటర్ నిర్మాణం చురుకుగా జరుగుతున్నదని అన్నారు.

మారుమూల ప్రాంతాలకు సినిమాను తీసుకెళ్ళాలన్నదే మా థియేటర్ నిర్మాణంలో ప్రధాన ధ్యేయమని అన్నారు. ఈ థియేటర్ నిర్మాణానికి కేవలం రు. 80 వేలు అయ్యి అవుతుందని అన్నారు. ప్రస్తుత సంవత్సరం ముగిసే లోపల పనులు చుట్టుపట్ల జరుపబడుతుందని మరో ఆరు థియేటర్లను నిర్మించాలని భావిస్తున్నానని అన్నారు.

నక్సలైట్ ఖైదీల విడుదల

శ్రీ తిర్పూరితాకూర్ ప్రకటన

పాట్నా, జూన్ 26

వివిధ జిల్లాలలో వుండి లేదా నేరస్థులుగా జైలులో అయిదు సంవత్సరాలు గడిపిన నక్సలైట్ ఖైదీలను సంబంధించి త్వరలోనే విడుదల చేస్తామని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్ ప్రకటించారు.

ముఖ్యమంత్రిగా పదవీస్వీకారం చేసిన అనంతరం నిన్న విలేకరులతో మాట్లాడుతూ దేశానికి వారందరిని విడుదల చేస్తానని అన్నారు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి ఎన్నికయిన నక్సలైట్ నాయకులు శ్రీ సంతోష్ రాణాపై గల కేసులను ఉపసంహరిస్తానని అయన అన్నారు

శ్రీ రాణాపై గల కేసులను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం యిప్పటికే ఉపసంహరించింది.

ఆయా వ్యక్తులు కేసులను వరిశీలించిన అనంతరం రాష్ట్రంలోని రాజకీయ ఖైదీలందరిని విడుదల చేస్తానని అన్నారు.

నిరాధారమైన ఆరోపణలు

బీహార్ జనతాపార్టీ లెజిస్లేటర్ పార్టీ నాయకుని ఎన్నికకు జరిగిన పోటీని నిర్వహించిన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దానాజీ దేశ్‌ముఖ్ పక్షపాత వైఖరి అవలంబించారన్న ఆరోపణ నిరాధారమైందని ఆయనఅన్నారు.

నాయకత్వ పదవికి పోటీ చేసి ఓడిపోయిన శ్రీ సత్యేంద్ర నారాయణ్ సిన్హాతనకు పూర్తి తోడ్పాటు యివ్వడానికిహామీ యిచ్చారని అన్నారు. శ్రీ సిన్హాతో గంట పాటు చర్చించిన అనంతరం ఆయన పై విషయాన్ని చెప్పారు.

ఈ నెల 27 న బీహార్ శాసనసభ సమావేశం

పాట్నా, జూన్ 26

బీహార్ శాసనసభ ఈ నెల 27 వ తేదీ ఉదయం 11 గంటలకు సమావేశమౌతున్నట్లు అధికారులు తెలియజేస్తున్నారు.

అధ్యాపకేతరసిబ్బంది సమ్మె నాల్గవ రోజు జయప్రదంగా ముగింపు

హైదరాబాదు, జూన్ 25

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 22 వ తేదీన ప్రారంభమయిన అనుబంధకళాశాలల, పాఠశాలల అధ్యాపకేతర సిబ్బంది సమ్మె నాలుగవ రోజు నేటితో ముగిసింది. ఐక్య కార్యాచరణసమితి కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి అన్నికేంద్రాలలోనుసమ్మె జయప్రదంగా జరుగుతోంది.

అనేక జిల్లా కేంద్రాలలో అంచెలవారీ నిరాహార దీక్ష ప్రారంభమైందని, సమితి అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ రాని సుబ్బారావు, శ్రీ కంకరయ్యారావులు తెలిపారు.

నిరవధిక నిరాహారదీక్ష శ్రావణ బహుళ కొంత జరుపుతున్నారు నీరసంగా వున్నా చాలా ఉత్సాహంగా కనిపించారు.

రాష్ట్ర విధాన సభలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులు శ్రీ కె. యల్. మహేంద్ర నిన్న నిరాహారదీక్ష శిబిరాన్ని దర్శించి దీక్ష వహించిన వారిని అభినందించారు.

తదుపరి అక్కడ చేరిన అధ్యాపకేతర సిబ్బందితో మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా రాష్ట్ర వ్యాప్తంగా సమస్త అధ్యాపకేతర సిబ్బంది ఐక్యంగా తమ న్యాయమైన హక్కులకోసం పోరాటానికి తలపడడం చాలా ముదావహమనీ, ఆందోళన చాలా తీవ్రంగా సాగుతున్నందుకు అధ్యాపకేతర సిబ్బంది అభినందనీయులని అన్నారు. కష్టనష్టాలు యాభయ్యండి అధ్యాపకేతర సిబ్బంది వెంట వున్నారనీ, తాము యీరోజే రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తమ అనుబంధ సంస్థకు, అధ్యాపకేతర సిబ్బంది ఆందోళనకూ సర్వవిధాల తోడ్పాటు అందిస్తామని కోరుతూ సూచనలు పంపుతున్నామని తెలిపారు. శ్రీ మహేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎప్పుడు ఏ ఉద్యోగులు న్యాయమైనకోర్కెలు కోరినా, ప్రభుత్వం విధులు లేవనే. ఇంటి సాకు చెబుతోందని అన్నారు.

రాష్ట్ర విధానమండలి సభ్యులు శ్రీ వి. పి. రాధారావారి, మండలిలో జనతాపార్టీ ఉప నాయకులు శ్రీ యస్. యస్. రాజు కూడా శిబిరాన్ని దర్శించి, అభినందించారు. దీక్ష వహించిన వారిని అభినందించారు.

శ్రీ రాధావారి మాట్లాడుతూ ప్రభుత్వం అధ్యాపకేతర సిబ్బంది కోర్కెల విషయమై దిగిరాక తప్పదని, అలాకాకపోతే గడ్డెదిగక తప్పదని అన్నారు. తమ సంపూర్ణ సహాయ సహకారాన్ని వాగ్దానం చేశారు.

శ్రీ యరి, యస్. రాజు మాట్లాడుతూ తమ తమ పార్టీల సంపూర్ణ మద్దతు అధ్యాపకేతరసిబ్బంది న్యాయమైన కోర్కెలపరిష్కారానికి వుంటుందని చెప్పారు.

సంఘీభావ సభ

అధ్యాపక జేఏసి సమితి ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు నిన్న సంఘీభావ సభ జరిపారు. వీరిలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది సభ్యులుగా వున్నారు. సభకు శ్రీ యస్. కె. తోట్టిబాలా అధ్యక్షత వహించారు.

సభలో ప్రసంగాలు అనంతరం, అధ్యాపకేతర సిబ్బంది న్యాయ సమ్మతమైన పోరాటంపట్ల హృదయపూర్వక సామీప్యాన్ని వ్యక్తం చేస్తూ తీర్మానించారు.

చల్లపల్లిలో అరు పూరిళ్ళు, రెండు గడ్డివాముల దగ్ధం

చల్లపల్లి, జూన్ 25

నేడిక్కడ అగ్ని ప్రమాదం సంభవించిన ఫలితంగా 6 పూరిళ్ళు, 2 గడ్డి వాములు దగ్ధమయ్యాయి.

ముందుగా ఒక పూరిల్లుకు నిప్పంటుకుంది. అత్యధిక తీవ్రమైన గాలులు వీయడం వల్ల ప్రక్కనున్న ఇళ్ళకు కూడా నిప్పంటుకుంది.

సుమారు రు. 25 వేలు నష్టం వుంటుందని అంచనా.

స్థానిక ప్రజలు చల్లపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. యస్. యన్. రెడ్డి, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బాలయ్య, వారి సిబ్బంది సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు.

అందరు నుండి ఫైర్ ఇంజన్‌లు ఆలస్యంగా రావటానికి కారణం అని సరిగా పని చేయకపోవడంతో మంటలను అదుపులో పెట్టడానికి ఆటంకం కలిగింది.

చల్లపల్లిలో ఫైర్‌స్టేషన్ గురించి అనేక విజ్ఞప్తులు చేసుకున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. అందువల్ల వెంటనే ఫైర్ స్టేషన్ ఆవశ్యకతను గుర్తించి యిక్కడ దానిని ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డితో శ్రీ ఉర్స్ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 25

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డితో కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ యిక్కడ సమావేశమయ్యారని జరిపారు.

శ్రీ కమలాపతిత్రిపాఠీ, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సి. పంత్‌సు కూడా శ్రీ ఉర్సు కలిశారు.

పార్టీనుండి వైదొలగిన పలువురు ఎం ఎల్ ఎ లు ముందుగానే తనకు వ్యతిరేకంగా పనిచేసిన విషయాన్ని వారికి తెలిపారు.

రాష్ట్రంలో పరిస్థితిపై నిర్ణయాలు తీసుకునేందుకు ముఖ్యమంత్రికి అధికారం యివ్వవలసిందిగా కేంద్ర నాయకత్వాన్

ఆదిలోనే హద్దుమీరిన బాదల్ మంత్రివర్గం

అవతార్ సింగ్ మల్హోత్రా విమర్శ

చండీగఢ్, జూన్ 25

మంత్రివర్గ ప్రమాణం పదిగంటలకు మొదలవుతుందని పదే పదే యిచ్చిన హామీని బాదల్ ప్రభుత్వం అదిలోనే ఉల్లంఘించడం తమ ఉదారత్వం కాదని పంజాబ్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అవతార్ సింగ్ మల్హోత్రా అన్నారు.

అధికారంకోసం పోరాటం తీవ్రతరం కావటంతో మంత్రివర్గం సంఖ్య 15 కాలానికి చేరిందన్నారు. కొత్త మంత్రివర్గం ఆరోగ్యకరమైన సాంప్రదాయాలను నెలకొల్పడంలోకాక, కొత్త రికార్డులు స్థాపించడంలో ప్రతిభ చూపించిందని విన్న ఇక్కడి వర్తకుల గోష్ఠిలో శ్రీ మల్హోత్రా తముక్కరించారు.

అయితే గతంలోని అకాలి జనతాదళ్ ప్రభుత్వాలకంటే యిది విస్తృత ప్రాతిపదికపై ఉందనీ, కొందరు పెద్దలూ, ప్రజాతంత్రవాదు అన్నారనీ ఆయన తెలిపారు.

మారిన ప్రభుత్వం పట్ల ప్రజాతంత్ర ప్రతిపక్షంగా వ్యవహరిస్తామనీ, నిర్మాణాత్మకంగా, విమర్శనాత్మక ప్రభుత్వం ఎలా తీరుతుందో అట్టి నిర్ణయిస్తామని తెలిపారు.

కాంగ్రెస్ విమర్శ

బాదల్ తన సొంత హామీలను కాదనే ఉల్లంఘించారని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ప్రకటనలో డిమాండ్ చేశారు.

తీరం తిరుకోరాన్న బాదల్ నిర్ణయం కన్నీటి తుడుపు చర్యమే నన్నారు. చిత్తశుద్ధి లేని మంచి పరిపాలన వారిస్తే ప్రజలు హర్షించరని శ్రీ గోయల్ తెలిపారు.

కమ్యూనిస్టు నాయకునికి బలమైన కత్తిపోట్లు

పాట్నా, జూన్ 26

బీహార్‌లోని బారంగబాద్ జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ మహబీర్ ప్రసాద్ ఆకోలాను మొన్న రాడ్‌గిర్ వద్ద దాడిచేసి కత్తితో పొడిచారు.

శ్రీ ఆకోలా విషమ పరిస్థితిలో రాడ్‌గిర్ ఆస్పత్రిలో వున్నారు.

ఇటీవల ఎన్నికల సందర్భంగా ఏర్పడిన తీవ్రవైషమ్యాలకు ప్రస్తుత పరిణామానికు గల సంబంధాన్ని త్రోసిపుచ్చడం సాధ్యం కాదని భావిస్తున్నారు. బారంగబాద్ జిల్లాలోనే వున్న గోహ నియోజకవర్గంలో ఎన్నికల పర్యవసానాలో జరిపోయిన 12 మందిలో 10 మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలున్నారు.

ఈ పరిణామపై పూర్తి వివరణ అరిపించాలని బీహార్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జగన్నాథమిశ్రా విన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఎన్నికల ఫలితాలపై జయప్రకాశ్ సంతృప్తి

బొంబాయి, జూన్ 26

శాసనసభల ఎన్నికల ఫలితాలపట్ల శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సంతృప్తిని వ్యక్తం చేశారని కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ యస్. కె. అద్వానీ తెలియ చేశారు.

శ్రీ అద్వానీ నిన్న సాయంత్రం శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను కలుసుకుని 50 నిముషాలపాటు జరిపిన చర్చలు జరిపారు. కేంద్రంలోను, రాష్ట్రాలలోను జనతా ప్రభుత్వాలు ఎటువంటి ఒడుదుడుకులులేకుండా ముందుకు సాగాలనే అభిప్రాయాన్ని శ్రీ జయప్రకాశ్ వ్యక్తం చేశారని శ్రీ అద్వానీ అన్నారు. ప్రజలు ఎంతో ఆశతో ఓటు చేసినందున యిది అవసరమని జె. పి. చెప్పారని శ్రీ అద్వానీ పేర్కొన్నారు.

అంతకు ముందు విద్యార్థి పరిషత్‌కు చెందిన 20 మంది విద్యార్థులు శ్రీ వారాయణ్‌ను కలుసుకుని శాలువతో సన్మానించారు. బలమైన, క్రమశిక్షణాయుత శక్తిగా విద్యార్థులు సంఘటితం కావాలని విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్ అన్నారు.

నర్సులకు శ్రీ రామన్ విజ్ఞప్తి

కొత్తగూడెం జూన్ 26

తమ పృత్తికి పూర్తిన్యాయం చేకూర్చవలసిందిగా సంగరేణి గనుల అస్పత్రులు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. యస్. రామన్ నర్సులకు విజ్ఞప్తి చేశారు.

కొత్తగూడెం గనుల ప్రధాన ఆస్పత్రిలో నర్సులు శిక్షణ పూర్తిచేసిన సందర్భంగా వారికి సర్టిఫికెట్లు యివ్వటానికి జూన్ 18న ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పై విధంగా విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి ఓలేటి రామన్ 12 మంది నర్సులకు సర్టిఫికెట్లు బహూకరిస్తూ మదర్ థెరెస్సాను ఆదర్శంగా తీసుకొని మానవజాతికి సేవ చేయాలని కోరారు.

సమావేశానికి అధ్యక్షతవహించిన అడిషనల్ జనరల్ మేనేజరు శ్రీ ఎం. కె. ఎ. సుబ్బయ్య హాజరయిన నర్సులు తమ శక్తిమేరకు రోగులకు సేవ చేయగలరన్న విశ్వాసాన్ని వ్యక్తంచేశారు.

చీఫ్ నర్సింగ్ మేడికల్ ఆఫీసరు శ్రీ కె. ఆర్. ఆర్. మోహన్‌రావు కూడా ప్రసంగించారు.

అనంతరం నర్సులు సాంస్కృతిక ప్రదర్శన యిచ్చారు.

కోట్లాది కాంగ్రెస్ నిధులు మింగిన ముఖ్యమంత్రులు

న్యూఢిల్లీ జూన్ 25

ఇటీవలి ఎన్నికలలో కాంగ్రెసు మాజీ ముఖ్యమంత్రులూ, ప్రస్తుత ముఖ్యమంత్రులూ తమ ఎన్నికల నిధిని అటు జమ కట్టకూలేదు. ఎన్నికల్లో అభ్యర్థులకు అందించనూలేదు.

కాంగ్రెసు కార్యవర్గ విస్తృత సమావేశంలో పార్లమెంటరీపార్టీ రాజ్యసభ ఉపనాయకులు శ్రీ ముల్కా గోవిందరెడ్డి నిన్న ఈ విషయాన్ని చేశారు.

ముఖ్యమంత్రులు వసూలు చేసినవి కోట్లాది రూపాయలున్నాయి. కానీ వాటి అచూపెట్టినదిల్లా తాము ఓడిపోటీచేసిన నియోజకవర్గాలలోనే నని చెప్పారు.

కాంగ్రెస్ పనితీరుపైకి విధుల కొరత కూడా కొంత కారణమన్నారు. ఎ. ఐ. సి. సి., ఏ. పి. సి. సి. అకు మళ్ళీ మంత్రులు నియమించి ఉండకపోవడం తెలిపారు.

ఎమర్జెన్సీ అత్యాచారాలపై పార్టీయే ఒక కారణం సంఘాన్ని నియమిస్తే మళ్ళీ అది ఏడంలో కొచ్చిన తర్వాత అటువంటి పొరపాటు తిరిగి చేయకుండా ఉండవచ్చు నన్నారు. తాడ్కుండే కమిషన్ తీరు లా ఈ అనధికార సంఘం ఎప్పుడవ వచ్చునని తెలిపారు.

రైతులపై వాహనపు పన్ను భారం తగ్గించే సమస్య

ప్రభుత్వ పరిశీలన

హైదరాబాదు జూన్ 25

ట్రాక్టర్లతో తమ సొంత పనులు చేసుకుంటూ ఇతరుల వ్యవసాయ పనులకు "కిరాయి"కి వినియోగించినప్పటికీ రైతులపై వాహనపు పన్ను భారాన్ని తగ్గించేందుకు మినహాయింపు కొరకుగాంచే విషయం ప్రభుత్వం పరిశీలిస్తోంది.

రవాణా మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య, నిన్న శాసనసభ్యులకు ఈ విషయం తెలిపారు.

ట్రాక్టర్లను రైతులు తమ సొంత పనులతోపాటు ఇతరత్రా లారీలు మాదిరిగా వినియోగించుకున్నప్పటికీ వాహనపు పన్ను మినహాయింపు చూడాలని శ్రీ శ్రీనివాసులురెడ్డి కోరారు.

భూసంస్కరణలవల్ల భూమి కోల్పోయినవారు కేవలం సొంత పనులకే ట్రాక్టర్లు వినియోగించాలంటే భారమవుతుందన్నారు. లారీల మాదిరిగా ట్రాక్టర్లను రవాణాకు వినియోగిస్తే పన్ను మినహాయింపు చూడబోదని మంత్రి శ్రీ హనుమయ్య సమాధానమిచ్చారు. ఇతరుల వ్యవసాయ పనులకు వినియోగించి దారంతగ్గించుకోవడానికి వీలు ధనలు సడలించే విషయం పరిశీలిస్తామన్నారు.

ఈ భారం తగ్గించేందుకే ఆరునెలకొకసారి తీసుకోవలసిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను రెండేళ్ళకు పొడిగించామన్నారు. [ఎ. వి.]

మృత ప్రాయంగావున్న మినీ ఉక్కు ఫ్యాక్టరీలు

శ్రీ పట్నాయక్ చెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 26

దేశంలోని మినీ ఉక్కు కర్మాగారాలన్నీ ఆర్థికంగా నష్టంతో వుండటమేగాక దాదాపు మృతప్రాయంగా వున్నాయని కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ బిజూ పట్నాయక్ రాజ్యసభలో నిన్న తెలిపారు.

శ్రీయుతులు బోలా ప్రసాద్, వసక్ కుమార్ రాహుల ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పుతూ పై విషయాన్ని తెలిపారు.

మినీ ఉక్కు కర్మాగారాలు పునరుజ్జీవనానికి భారత వాణిజ్య పారిశ్రామిక మండలి తమ సమర్పణ ఏవైనా సూచనలు చేసిందా అని వాడు ప్రశ్నించాడు.

అవసరం లేకపోయినప్పటికి "పుట్ల గొడుగుల్లా" పెరిగేటట్లు మినీ ఉక్కు కర్మాగారాల ఏర్పాటుకు గత ప్రభుత్వం 206 లైసెన్సులు యిచ్చిందని శ్రీ పట్నాయక్ అన్నాడు.

దేశంలో విద్యుత్ కొరతగా వుండగా, ఈ ఉక్కు కర్మాగారాలు అధికశక్తిగల విద్యుత్ కొలుములను వాడివలసి వుందని అన్నాడు.

పై పేటురంగంలో ఈ ఫ్యాక్టరీల ఏర్పాటుకు గత ప్రభుత్వం అనుమతి యిచ్చిందని అన్నాడు. జాతీయ బ్యాంకులు, పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు, యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాలు మొత్తం రు. 260 కోట్లు ఈ కర్మాగారాలకు అప్పుగా ఇచ్చాయనిన్నాడు. ఈ మొత్తాన్ని తిరిగి రాబట్టే విధానాలపై అధికారులతో చర్చలు ప్రారంభించామని అన్నాడు.

బొంబాయికి ప్రత్యేక సిటీ సెంట్రల్ కాంగ్రెస్ కమిటీ

న్యూఢిల్లీ, జూన్ 26

గ్రేటర్ బొంబాయిలోని ఎన్నికలతోసహా కార్పొరేషన్ వ్యవహారాలను ప్రత్యేకంగా ఏర్పాటుచేసే బొంబాయి సిటీ సెంట్రల్ కాంగ్రెస్ కమిటీ చూస్తుంది.

బొంబాయిలోని మిగతా పార్టీ నిర్మాణ వ్యవస్థను జిల్లా కాంగ్రెస్ కమిటీల కింద్రకు తేవడం జరుగుతుంది. ఇది మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో భాగంగా వుంటాయి.

మహారాష్ట్ర, బొంబాయికాంగ్రెస్‌కమిటీల పరిధానికి సంబంధించి టిడ్కే, వ్యాస్ పరికరాలు ప్రధానాంశాలపై విరంగా వున్నాయి.

ఏర్పాటు చేయనున్న బొంబాయి సిటీ సెంట్రల్ కమిటీ పర్యంత ప్రతిపత్తిని కలిగివుంటుంది దాని ఎరిదిలోని అంశాలను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేజిడ్డడం జరగదు.

రెండు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల పరిధానికి సంబంధించి సూత్రపాయంగా గత సంవత్సరం జరిగిన విజ్ఞయానికి కార్యవర్గం గత రాత్రి ఆమోదం తెలిపింది.

శ్రీ నరేంద్ర టిడ్కే, శ్రీ యం. ఆర్. వ్యాస్ కమిటీ నివేదిక ఒక నెల రోజుల క్రితం కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డికి సమర్పించడం జరిగింది.

కేదారనాథ్ సహానీ ప్రమాణ స్వీకారం

ఢిల్లీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్‌గా

న్యూఢిల్లీ, జూన్ 26

ఢిల్లీ మెట్రో పాలిటన్ కౌన్సిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్‌గా శ్రీ కేదారనాథ్ సహానీ, సభ్యులుగా శ్రీ మదన్‌లాల్ ఖురానా శ్రీ రాజేశ్ కర్మ, శ్రీ పి. కే. ఎంగ్ ప్రమాణ స్వీకారం చేశారు.

లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ డి. ఆర్. కోఠారీ వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీ సహానీ ఆర్థిక, రవాణా, ప్రణాళిక, విద్య, స్థానిక స్వపరిపాలన, పట్టణాభివృద్ధి, హిందీ భాషలను నిర్వహిస్తారని రాష్ట్రపతి భవన్ నుండి వెలువడిన ప్రకటనలో తెలుపబడింది.

శ్రీ ఖురాన, పరిశ్రమలు, ఆహారం, పౌర సరఫరాలు, వైద్య, న్యాయ శాఖలు, శ్రీ కర్మ కార్మిక, ఉపాధి, పన్నులు, ఎక్సైజ్, జైళ్ళ శాఖలను, శ్రీ ఎంగ్ అభివృద్ధి పంచాయితీలు, సహకారం, సాంఘిక సంక్షేమం, హరిజన సంక్షేమం, ఇంధనం, వరద నిరోధకశాఖ అమలు చూస్తారని పేర్కొనబడింది.

ప్రమాణ స్వీకారం తరువాత శ్రీ సహానీ మాట్లాడుతూ ఈ కొత్త కౌన్సిల్ పేర పౌర ప్రాణి పెంపుదలకు, రాజధాని అభివృద్ధికి పాటుపడుతుందని తెలియజేశారు.

శతపథిపై ఒరిస్సా శాసనసభ్యుల ఫిర్యాదు

ఆమెకు ఉన్నత పదవి యివ్వరాదని శ్రీ చంద్రశేఖర్‌కు విజ్ఞప్తి

భువనేశ్వర్, జూన్ 26

"పర్షణకు తలపడే ధోరణి, ప్రతిష్ఠ కోసం పాటుపడడం మానుకుని ప్రజల్లో తనపై ఆగ్రహం తల్లారేవరకూ మౌనంగా పనిచేయ వలసిందిగా" మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథికి సలహా ఇవ్వాలని జనతా అధ్యక్షులు చంద్రశేఖర్‌ను 107 మంది ఒరిస్సా శాసన సభ్యులు కోరారు.

రాష్ట్ర విజిలెన్స్ విభాగం, రిటైర్డ్ హైకోర్టు జడ్జి అమిపై పెట్టిన కేసుల ఫలితాలు తెలిపే వరకూ "పార్టీలో ఉన్నత స్థానం కోసం" ఆమె ప్రయత్నించకుండా నిరీక్షించాలని వారు చెప్పారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి కాకముందు శ్రీ నీలమణిదొరాయి, రాష్ట్ర జనతాశాఖ కాత్కాలిక అధ్యక్షులు శ్రీ విశ్వనాథపండిట్ చెప్పారు.

వారిద్దరూ నిన్న ఢిల్లీ నుండి తిరిగి వచ్చారు.

చంద్రశేఖర్‌కూ, ప్రధాని శ్రీ మొరార్జీకి మెమొరాండంసమర్పించామని శ్రీ పండిట్ తెలిపారు.

కేరళయూనివర్శిటీలో రక్షణ అధ్యయన కోర్సులు

తిరువనంతపురం, జూన్ 25

కేరళ యూనివర్శిటీలో రక్షణ అధ్యయన కోర్సులను ప్రవేశ పెట్టడానికి చర్యలు తీసుకోవాలని యూనివర్శిటీ సిండికేట్ నేడు నిర్ణయించింది.

శ్రీ స్వాతి తిరునాళ్ సంగీత అకాడమీ, ఫైన్ ఆర్ట్సు కళాశాలను యూనివర్శిటీకి అనుబంధించాలని కూడా సిండికేట్ నిర్ణయించింది.

రేడియో

మంగళవారం, జూన్ 28

శక 1899 ఆషాఢ 7

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం; 6.55 కడప జిల్లా సమాచారాలు; 7.15 లలితసంగీతం; నరసింహమూర్తి, పుష్పలత, విశ్వనాథం-సీత 7.30 చిత్రసీమ; 8.30 వాసా పద్మనాభం గానం; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 చిత్రసీమ; 12.05 వాసా పద్మనాభం గానం; 12 20 హిందీ పాఠం; 1.00 చిత్రసీమ; 2 30 ప్రసారసమాప్తి.

ప్రసారము III

5 15 వాసా పద్మనాభం గానం; 8.00 ఏది న్యాయం-నాటకం; 9 30 జాతీయ కార్యక్రమం-సంభాషణం; 9.45 రాగం తానం, పల్లవి; 10 30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం; 6.55 జిల్లా సమాచారాలు; 7.15 లలిత సంగీతం; 7.30 జయవిజయం; 7.45 చిత్రతరంగిణి 8.30 రాజా జగన్నాథదేవ్ వర్మ పమొరిన్; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 చిత్రతరంగిణి; 12.05 రాజాజగన్నాథదేవ్ వర్మ పమొరిన్; 2.10 చిత్రతరంగిణి; 2 30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5 15 శ్రోతలు కోరినకర్ణాటక సంగీతం; 5 30 సంగీత శిక్షణ (దేశభక్తిగేయం) 5.45 హిందీపాఠం; 6.30 చిత్రతరంగిణి 8 00 ఏది న్యాయం; నాటకం; 9.15 ప్రసంగం; 9.30 జాతీయ కార్యక్రమం, ప్రసంగం. 9 45 రాగం, తానం, పల్లవి; 10.30 ప్రసార సమాప్తి.

తా... కితే కం.....దిపోతానోయ్
అం. ..టితే మా. ...దిపోతానోయ్

ఘరానా పెద్దల గుట్టు
బట్టబయలు చేసే వలపు
వన్నెల బిసనకట్టా
సొగసులు విరజిమ్మే
మిస్. నాగభూషణం

శ్రీవాణీ ఆర్ట్ కంబైన్స్
ఒకే రక్తం
రచన-దర్శకత్వం: యస్. విభుబ్బరాజు పిచంద్రశేఖరరెడ్డి.
అన్నపూర్ణా బ్యానర్స్

గుజరాత్ సేవింగ్స్‌కు

తమ స్వంత గ్రామం - పట్టణంలోనే ఆకర్షణీయమైన కమీషన్ మరియు బోనసుపై పూర్తి-పాక్షిక సమయంలో పనిచేయుటకు 2000 మంది ఏజెంట్లు కావలెను. ఉద్యోగులు — నిరుద్యోగులు — వ్యాపారస్తులు గుజరాత్ సేవింగ్స్‌కు చెందిన సమీప శాఖలోగాని, దిగువ వారినిగాని సంప్రతించవచ్చును.

గుజరాత్ సేవింగ్స్

ఆంధ్రప్రదేశ్ బ్రాంచీలు :

1] 5.1 751, బ్యాంక్‌స్ట్రీట్ కోఠి, తాజ్‌హోటల్ ఎదురుగా, హైదరాబాద్.1. ఫోన్ 53706
2] గాంధీనగర్, కొట్నూరి బిల్డింగు, బీచెంటరోడ్, విజయవాడ - 3. ఫోన్ 72152
3] 46.22.5 మేడపైన, స్టేషన్ రోడ్ విశాఖపట్నం.530016
4] 1.6.51 మార్కెట్‌రోడ్, బ్లాక్ టవర్‌దగ్గర, జగిత్యాల [పోస్టు] కరీంనగర్ జిల్లా
5] డాక్టర్ సుబేదార్స్ క్లినిక్, గాంధీచౌక్, విశాఖపట్నం
6] 1.6.5 శాస్త్రిరోడ్, కరీంనగర్
7] రాష్ట్రపతిరోడ్, గాయత్రి బిల్డింగ్, నల్గొండ
8] 3.3.27 షా బజార్, మహబూబ్‌నగర్
9] రోడు నెం. 23-11-40 వేంకట్ బిల్డింగు ఎలూరు బజారు, గుంటూరు 3
10] 18/177 నెహ్రూ రోడ్, కర్నూల్
11] 8.24.151, కె. వి. పి. బిల్డింగ్, మెయిన్‌రోడ్, రాజమండ్రి
12] 71.చంద్రలోకబిల్డింగు. 111 సరోజినీదేవీరోడ్డు కోరమండల్ ఎదురుగా, సికింద్రాబాద్.500003
13] పి. ఆర్ రావు బిల్డింగు మెయిన్ బజారు, కాకినాడ
14] పి. వి. ఎస్. మాన్‌షన్, శేషాపిరాన్ వీధి, చిత్తూరు
15] బస్‌స్టాండువద్ద పి. ఓ. నిర్మల్
16] 21/186 వజీర్ సాహెబ్ వీధి, కడప
17] 37-1.238 ట్రంకు రోడ్డు, ఒంగోలు
18] శంకర్ భవన్, రింగురోడ్డు, శ్రీకాకుళం
19] 7-142 ప్రకాశ రోడ్డు, అనంతపూర్
20] 15 జె.వి మున్సిపల్‌బిల్డింగ్స్ ట్రంకురోడ్డు, నెల్లూరు
21] 5. మేడమీద అన్నపూర్ణా మార్కెట్, బరంపురం
22] 8.3 51 సుందరబాబీస్ రోడ్ సుందర్ భవన్, జమ్మూ.507001

హెచ్. ఓ. 518, కల్బాదేవిరోడ్, బొంబాయి.400002 (మూడవ అంతస్తు)

భారతదేశ మంతటా బ్రాంచీలు గలవు.

పన్ను చెల్లింపుదార్లు

★ గుర్తుంచుకోండి
మీ అంచనా ప్రకారం పన్ను చెల్లించాలి

★ మీ ఆదాయం/సంపద గురించిన రిటర్నును జూన్ 30 లోగా పంపండి

జారీ చేసినవారు :
డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్
(పబ్లికేషన్స్ అండ్ పబ్లిక్ రిలేషన్స్)
ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్
న్యూఢిల్లీ.

davp 77/69

...రు. 10,000లు విలువైనవి బహుమతులు గెలవండి- ఎంట్రీఫీ లేదు.

నక్షత్రాలు కొరకు 58 గళ నమూనా

7	22	19	10
17	12	13	16
14	15	18	11
20	9	8	21

మొదటి బహుమతి ఫిఫ్టీఫిఫ్టీ 1, 2 వ బహుమతి: (1) టెపుకొరార్. లేక రేడియోగ్రాం, 3 కన్సోలేషన్ బహుమతి: 200 లేక ఎక్కువ రు. 270/- చొప్పున 4వ్యాండ్ సేవింగ్ హిస్ట్రీ ట్రాన్సిస్టర్ పరం ధరకే. ప్రమోటర్ల నిర్ణయమే చివరిది. ఒక అమ్మకాల పెంపు ఉద్యమం. ప్రమోటర్ల నిర్ణయమే చివరిది. తప్పక అర్థమైనది.

పాదాకాగితంపై 16 వాక్యాలదులు తయారుచేసి 8 (ఎనిమిది) నుండి 23 (ఇరువదిమూడు) వరకు అంకెలు ఒకఅంకె ఒకసారి మాత్రమే ఉపయోగించి ఎదాకూడినా మొత్తం 62 (అరువదిరెండు) వచ్చునట్లు పూర్తిచేయాలి. ఫలితాలు తరువాత గెలిచినవారికి పోస్టేజి, ప్యాకింగ్ ఫీ చెల్లించుటకు తెలియజేయబడుతుంది. బహుమతులు ఇన్‌టిమేషన్ తెలియజేయబడిన విధంగా ఎంచబడతాయి. ఇక్కడ జరుగుతుంది నుండి ఒక ఎంట్రీ మాత్రమే అంగీకరించబడును లావాదేవీలు ఢిల్లీలో అన్నిటి కంటే ముందు వచ్చిన ఎంట్రీకి రు. 101/నగదు ప్రత్యేక బహుమతి.

ముగింపు తేది: 12.7.77.

ROXY AGENCIES (VA.12)
Geeta Colony :: Delhi - 110031

గొట్టిపాడు పంచాయతి

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా గొట్టిపాడు పంచాయతీ శాలాకు దిగువ తెలిపిన పనులు చేయుటకున్నూ, పేపరు, వస్త్రికి హెల్తు సామాన్లు, ఆఫీసు వస్త్రిపర్ సప్లై చేయుటకున్నూ, సీలు చేయబడిన టెండర్లు ఈ దిగువ చేర్పాలు గల వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని 2-8-77 వ తేదీ ఉదయము 11 గంటల వరకు అందుకొనబడును. అందుకొనబడిన టెండర్లు హాజరైన టెండరుదార్ల సమక్షమున అదే రోజు 11-30 గంటల వరకు తెరవబడును. సైపరీ వస్త్రికి హెల్తు మరియు ఆఫీసు పర్నిచర్ సప్లై చేయుటకు, ఎడిడిగా రు 50/- లు ధరావత్తు చెల్లించవలయును, టెండరు పారములు, ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెల్సికొనవలయును.

క్ర సం	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు
		రు.	రు.
1.	కె. బ్రహ్మయ్య ఇంటి నుండి వి. మలేషన్ ఇంటి వరకు ఇసుక రోడ్డు.	700	35
2.	వి. ప్రకాశము ఇంటినుండి కె. పకాపిటేర్ ఇంటి వరకు ఇసుక రోడ్డు	700	35
3	డి. కోటేశ్వరరావు ఇంటినుండి బి నీలాంబరం ఇంటి వరకు ఇసుక రోడ్డు	700	35
4	ఎరుకలపాలెం బజారునుండి ఎన్. నరసింహయ్య దాని వరకు ఇసుక రోడ్డు	1850	95
5.	ఆంజనేయస్వామి గుడి నుండి ఆంకమ్మ చెట్టు తట్టా వరకు ఇసుక రోడ్డు	2000	100
6.	పి రామకృష్ణమూర్తి ఇంటి నుండి జి. రంగయ్య ఇంటివరకు ఇసుక రోడ్డు	1300	65
7.	పి. ఆంజయ్య యింటినుండి జి. మస్తాన్‌రావు దొడ్డి వరకు ఇసుక రోడ్డు	600	30
8	అంబాడి రామన్న యింటినుండి ఎస్. రామలింగయ్య దొడ్డి వరకు ఇసుక రోడ్డు	600	30
9.	విమ్మగడ్డ నరసింహయ్యగారి రావికి దొడ్డు, వెళ్ళేము నిర్మించుట	2000	100
10.	జి లక్ష్మీనారాయణ ఇంటినుండి కె. నాగేశ్వరరావు ఇంటి వరకు ఇసుక రోడ్డు	800	40
11.	ఎండి రెపుమండి మాలపల్లె స్మశానము వరకు ఇసుక రోడ్డు	2000	100
12.	పి పుల్లారావు ఇంటినుండి జి వీరభద్రరావు ఇంటి వరకు ఇసుక రోడ్డు	620	30
	పి. లక్ష్మీనారాయణ ఇంటి నుండి కాటూరి వారి పర్తం వరకు ఇసుక రోడ్డు	620	30
	యల్. సుబ్బారావు దొడ్డి నుండి పి పున్నయ్య ఇంటివరకు ఇసుకరోడ్డు	950	50
	కె కోటయ్య ఇంటినుండి యమ్ కోటయ్య దొడ్డివరకు ఇసుక రోడ్డు.	620	30
	ఎన్. శీతారామయ్య ఇంటి నుండి చెరువు గట్టు వరకు ఇసుక రోడ్డు	500	25
	మూలబంది నుండి చెరువుకట్టవరకు ఇసుక రోడ్డు	550	30

(సం) ఈమని సోమిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
గొట్టిపాడు పంచాయతీ.

కాశ్మీర్‌లో 1953 నాటి పరిస్థితి పునరుద్ధరణ

నేషనల్ కాన్ఫరెన్స్ ఎన్నికల హామీ

శ్రీనగర్, జూన్ 26

జమ్మూ - కాశ్మీర్ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్సు అధికారంలోకొస్తే మా "ఆకాంక్షకు విరుద్ధంగా" కేంద్రం తెచ్చిన చట్టాలన్నిటినీ రద్దు చేస్తామని షేక్ అబ్దుల్లా అన్నాడు, మాజీ మంత్రి శ్రీ జి. ఎం. షేక్ అన్నాడు.

పార్టీ యువ విభాగం ఆధ్వర్యాన మొన్న యిక్కడ జరిగిన సభలో ప్రసంగిస్తూ 1953 లో షేక్ అబ్దుల్లా అరెస్టు తరువాత తమ ఆకాంక్షలకు భిన్నంగా వున్న కేంద్ర చట్టాలన్నిటినీ రద్దుచేస్తామన్నాడు.

అబ్దుల్లాబ్యాంకర్ జహాన్ బేగం (ఎం.పి.) కూడా సభలో ప్రసంగించారు.

కేంద్రానికి వెళ్ళిన రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, కమ్యూనికేషన్‌లు తప్ప మిగతా వ్యవహారాలన్నీ కాశ్మీర్‌కు సంపూర్ణ అంతరంగిక సార్వభౌమాధికారం" ఉండన్నాడు. దీనిని దెబ్బతీయడానికి ఎవరు ఏ పక్షంనుండి ప్రయత్నించినా ప్రతిఘటిస్తామని హెచ్చరించాడు.

తాము పోట్లాటకు ప్రోత్సాహమిస్తున్నామన్నఅభిప్రాయాన్ని ఖండిస్తూ తమ రాష్ట్రం అనుబంధితమైందన్న విషయాన్ని పార్టీలో ఎవ్వరూ సవాల్ చేయడం లేదన్నారు.

మాకు ఓటు వేస్తే 1953 ఆగస్టు 9 కి ముందు స్థానాన్ని రాష్ట్రానికి పునరుద్ధరిస్తామన్నాడు. కాశ్మీర్ ఒప్పందానికి ముందు జరిగిన చర్చలో 1953 ఆగస్టు 9 తర్వాత చేసిన కేంద్ర చట్టాలను పరిశీలించేటట్లు నివ్వాలని షేక్ అబ్దుల్లా కోరాడు.

రాష్ట్రంలో ఎన్నికలు వాయిదా వేసినందువల్ల జనతా అవకాశాలు పెరిగినట్లేదు. మా పార్టీ బలహీనపడేదీ లేదని శ్రీ షా అన్నాడు.

మూకుమ్మడి అరెస్టులు

రాష్ట్రంలో హోంమంత్రి తరఫ్‌సింగ్ పర్యటన తర్వాత నేషనల్ కాన్ఫరెన్స్ కార్యకర్తలను మూకుమ్మడిగా అరెస్టుచేసి ఓటర్లను భీతావహుల్ని చేస్తున్నారన్నాడు.

ప్రధాని మొరార్జీ మూడు రోజుల ఎన్నికల పర్యటన అంగరంగరగా రాష్ట్రంలో మూకుమ్మడి అరెస్టులు, భీతావహం సృష్టిస్తున్నారని నేషనల్ కాన్ఫరెన్సు, కాంగ్రెస్ పార్టీలు తీవ్రంగా విమర్శించాయి.

నెలనుండి ప్రారంభమయ్యే పర్యటనలో 20 ఎన్నికల సభల్లో మొరార్జీ ప్రసంగిస్తారు అయన హెలికాప్టర్‌లో పర్యటిస్తారు.

జనతాపార్టీ ప్రభుత్వ యాంత్రాంగం రాష్ట్రంలో సృష్టిస్తున్న భీతావహం గురించి ప్రధాని, హోంమంత్రి ఎన్నికల కమిషనర్ శ్రీ జి. యమ్ షా తెల్పగలం.

హిందీపండితుల ట్రైనింగ్ పరీక్షలు

జులై 4 నుండి

హైదరాబాద్, జూన్ 26

హిందీ పండితుల ట్రైనింగ్ పరీక్షలు జులై 4 నుండి జరుగుతాయని ప్రభుత్వ పరీక్షల కమిషనరీ విడుదల చేసిన పత్రికా ప్రకటన తెలియజేసింది.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి. రాఘవాచారి, ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ - 520004, R. No. 3118/57.